తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 228
శనివారం 23, జనవరి 2026
॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## రిటైర్మెంట్ అయినా వదిలిపెట్టం!

- ఏ పొక్కలో దాక్కున్నా, సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొచ్చి విచారిస్తం
- చట్టాన్ని అతిక్రమించి పని చేసే అధికారులు, పోలీసులకు మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరిక
- రేపు అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. మీకు ఏమాత్రం సహకరించం.
- మీ సొంత డబ్బులతో, సొంత లాయర్లను పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని వాఖ్య
- జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్ రావు

7లో



## రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు...
# చేవ చచ్చి పోయింది

- బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే ఆయనకు చేతగావడం లేదు
- కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేనేలేదు
- ముడుపులు దండుకునేందుకు విచారణ పేరుతో సాగదీతలు
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలన్నీ ఉన్నాయి
- పోలీసులే విచారణ సందర్భంగా నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా?
- నాడు కేటీఆర్ చేసిన అరాచకాలు గుర్తుకొస్తే మా రక్తం మరుగుతోంది
- కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా?
- లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



కరీంనగర్: ఫోన్ ట్యాపింగ్‌తో పాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనేలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచు కుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమ యంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపిం చారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని మిగతా.. 2లో

# రేవంత్.. ఇదిగో నీ సింగరేణి అవినీతి చిట్టా!

- 540 కోట్ల ఈ- టెండర్‌ను కావలసిన వారికి కట్టబెట్టారు
- 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ లో 480 కోట్లకు కావలసిన కంపెనీకి
- 500 కోట్లు అదనంగా చెల్లింపులు
- సింగరేణి దాదాపు 200 కోట్లు అదనంగా చెల్లించాలి
- రామగుండంలో నీ సోలార్ పవర్ స్కామ్
- రామగుండంలోనీ సోలార్ పవర్ స్కామ్
- రేవంత్ రెడ్డి బావమరిది కోసమే సింగరేణిలో భారీ కుంభకోణాలు
- రేవంత్ రెడ్డి.. నీకు నిజాయితీ ఉంటే నీ బావమరిది సృజన్ రెడ్డిపై సిట్ వేయి
- తెలంగాణ సిరుల గని సింగరేణి నేడు సృజన్ గని గా మారింది
- భయపెట్టి నిబంధనలు మార్చి కోట్లాది రూపాయల స్కాం



- సైట్ విజిట్ విధానం తప్పయితే ప్రకాశం గని టెండర్ ని కూడా రద్దు చేయాలి
- ఆరు ఓబి కాంట్రాక్టర్లను వెంటనే రద్దు చేయాలి
- రేవంత్ రెడ్డి.. నీకు ధైర్యం ఉంటే వీడియో బయట పెట్టు
- బీఆర్ఎస్ బయట పెడితేనే ఢిల్లీలో ఎమర్జెన్సీ మీటింగ్
- సింగరేణిలో మరో భారీ అవినీతిని బట్టబయలు చేసిన మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్,జనవరి 23 (అక్షరగళం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, సింగరేణిలో జరుగుతున్న అవినీతి పూర్తి ఆధారాలతో బయటపెట్టారు. ఈరోజు రాష్ట్రంలో సిట్ అంటే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం కాదు.. స్క్రిప్టెడ్ ఇన్వెస్టిగేషన్ టీంగా మారింది. వరుసగా మీడియాకు లీకులు ఇస్తున్నారు. ఆ లీకులకు ఆధారాలు ఏమిటి? మీడియా సంస్థలు కూడా నిజంగానే జరుగుతున్నట్టు ఆ లీకులను ప్రసారం చేస్తున్నాయి. వాస్తవ పరిస్థితులు వేరు. ఇస్తున్న లీకులు వేరు. మొన్న నేను ఇన్వెస్టిగేషన్ కి వెళ్ళినప్పుడు కూడా నాపైన ఇలాంటి దుష్ప్రచారం చేశారు. వాస్తవానికి జరిగింది వేరు. బయట లీకులు ఇస్తూ ప్రచారం చేయించిన స్క్రిప్ట్ వేరు. ఒకరకంగా ఇది రాజ్యాంగం మీద దాడి. వ్యక్తిత్వ హననం అవుతుంది. ఈ లీకులకు బాధ్యత వహించాలి? లీకులు మిగతా.. 2లో




## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి


- 2014 నుంచి నేటి వరకు అన్నింటిపైనా విచారణ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపి చామల లేఖ

న్యూఢిల్లీ,జనవరి23 జనవరి 23 (అక్షరగళం): సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే మిగతా.. 2లో

## జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్

న్యూఢిల్లీ,జనవరి 23 (అక్షరగళం): దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం



ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెల పాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించను న్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.



## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

- ఒక్కరోజులోనే ఐదువేలు పెరిగిన రేటు

న్యూఢిల్లీ,జనవరి 23 (అక్షరగళం): తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకు తున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. గురువారం బంగారంలో లాభాల స్వీకరణ కని పించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. మిగతా.. 2లో

## అమెరికా మరో సంచలన నిర్ణయం

- డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటన

వాషింగ్టన్,జనవరి 23 (అక్షరగళం): అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విష యాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వో నుంచి అధికారికంగా వైదొలిగింది. రెండోసారి




బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం మిగతా.. 2లో

## సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- బాసర, వర్గల్‌లో జోరుగా అక్షరాభ్యాసాలు
- ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు



నిర్మల్,జనవరి 23 (అక్షరగళం): దేశవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను భక్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్య, జ్ఞానం, వాక్చాతుర్యానికి దేవతగా పరిగణించే సరస్వతి దేవికి అంకితం చేయబడింది. జ్ఞానం, విద్య, కళలలో విజయం కోరుతూ ప్రజలు సరస్వతి దేవిని పూజిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సృజనాత్మక రంగాలలో ఉన్నవారికి చాలా ముఖ్యమైనది. మారుతున్న ఋతువుల ప్రారంభం, వసంతకాలం ఆగమనాన్ని సూచిస్తుంది. వసంత పంచమి నాడు సరస్వతి దేవిని భక్తగా పూజించడం వల్ల చదువుపై దృష్టి పెట్టడానికి, జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని నమ్ముతారు. దీంతో పలు ఆలయాల్లో ముఖ్యంగా మిగతా.. 2లో

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా..


- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటీఆర్

హైదరాబాద్,జనవరి 23 (అక్షరగళం): లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. మిగతా.. 2లో



# వ్యవసాయం ఓ విజ్ఞానం

- జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్.. జై అనుసంధాన్
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
- సూర్యాపేటలో పలు కర్యక్రమాలకు హాజరు




సూర్యాపేట, జనవరి 23 (అక్షరగళం): 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్‌గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శు క్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉప యోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకు స్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, మిగతా.. 2లో

- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు



# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

న్యూఢిల్లీ,జనవరి 23 (అక్షరగళం): ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ. 80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు మిగతా.. 2లో

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా..

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు

చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని బాసర,వర్గల్, ఓయూ క్యాంపస్ తదితర సరస్వతీ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. అక్షరాభ్యాసాలకు చిన్నారులు తరలివచ్చారు. నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాసర పుణ్యక్షేత్రం. భక్తుల తో కిక్కిరిసిపోయింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్థరాత్రి నుంచి చదువుల తల్లి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. చిన్నారుల అక్షర శ్రీకార పూజలు.. గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు కొనసాగాయి. వసంత పంచమిని పిల్లలకు పాఠశాల విద్య ప్రారంభించడానికి శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున చిన్న పిల్లలకు మొదటిసారి రాయడం నేర్పించడం లేదా విద్యకు సంబంధించిన ఏదైనా కొత్త అడుగు వేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున పేద పిల్లలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు లేదా పెన్నులు దానం చేయడం కూడా పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసాలు సాగాయి.

## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

(మొదటి పేజీ తరువాయి)

స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ విచారణను పరిమితం చేయొద్దని కోరారు. సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక ప్రక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే దిశగా, గత పదేళ్లుగా టెండర్ల కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, వాటిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత, ప్రజాహితాన్ని కాపాడటం అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్ల ప్రక్రియలను ఈ ఉన్నత స్థాయి విచారణ బృందం పరిధిలోకి తీసుకురావాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# రేవంత్.. ఇదిగో నీ సింగరేణి అవినీతి చిట్టా!

మొదటి పేజీ తరువాయి..

చేసిన వాళ్ళ పరిస్థితి ఏమిటి అనేది వాళ్ళు ఆలోచించుకోవాలి కదా? మీడియాను కూడా నేను దయచేసి ప్రార్థిస్తున్నా.. లీకులను మీరు యథా విధంగా ప్రసారం చేస్తున్నారు. వాటిని క్రాస్ చెక్ చేసుకోవాలి.

90 శాతం లీకులు సత్యదూరం. మాకు మీడియాతో బాగుండడం అలవాటు. డిఫమేషన్ వేస్తే బాగోదు. వేస్తే ఎవరి మీద వేయాలి? పత్రిక మీద, టీవీ ఛానల్ మీద వేయాలి. అది వేయలేము. ఈరోజు కేటీఆర్ విషయంలో కూడా మీరు పదే పదే దుష్ప్రచారాన్ని, తప్పుడు లీకులను ప్రసారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లీకు వార్తల విషయంలో చిల్లర రాజకీయాలు, డ్రామాలు చేస్తోంది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది రేవంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం. చాతకాని వాళ్ళు చేసే పనేది. రేవంత్ రెడ్డి నీకు ధైర్యం ఉంటే వీడియో బయట పెట్టు. దమ్ముంటే నువ్విచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయి.

రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి దగ్గర ఈ విషయం అంతా ప్రారంభమైంది. ఆధారాలతో సహా రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి బాగోతం బయటపెట్టినందుకే ఈ తతంగమంతా ప్రారంభమైంది. తెలంగాణలో ఒక మాట ఉండేది. తెలంగాణ సిరుల గని సింగరేణి అని. నేటి మాట ఏమిటంటే సింగరేణి సృజన్ గనిగా మారిపోయింది. తెలంగాణ సిరుల గని సింగరేణి అయితే నేడు సింగరేణి సృజన్ గని. ఇదీ రేవంత్ పాలనలో జరుగుతోంది.

ఒక మంత్రి తన సోదరుని కంపెనీకి సైట్ విసిట్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని, ఆ మంత్రి ఏకంగా ప్రభుత్వంలో భాగస్వామి అయ్యుండి, మా కంపెనీకి సైటు విజిట్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వరు అని అధికారికి ఉత్తరం రాశాడు. ఈ వాటాల పంచాయతీ కాంగ్రెస్ పార్టీకి ఉరితాడుగా మారింది. సిట్ పేరు మీద రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభించారు.

ఇదొక మైన్ బ్లాక్ కుంభకోణం కాదు. ఇది చాలా పెద్ద కుంభకోణం. బావమరిది సృజన్ రెడ్డి కోసం చేసిన ఈ కుంభకోణం దేశం మొత్తం చర్చనీయాంశంగా మారింది. మొదటిసారి ఢిల్లీలో కోల్ మినిస్ట్రీ ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టింది. ఇది ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడు జరగలేదు.. రేవంత్ రెడ్డి చేసిన ఈ బొగ్గు కుంభకోణం వల్ల తెలంగాణ ప్రతిష్ట దెబ్బతిన్నది. కోల్ స్కాం ఎట్లా అయితే యూపీఏ ప్రభుత్వ పతనానికి దారితీసిందో, నేటి ఈ బొగ్గు కుంభకోణంతో కాంగ్రెస్ పతనానికి బీజం పడింది. యూపీఏ ప్రభుత్వంలో కోల్ స్కాం 1,50,000 కోట్ల స్కాం. అది మొత్తం దేశాన్ని కుదిపేసింది. ఈ గండం గట్టెక్కేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకు బీజేపీతో కుమ్మక్కై ఈ సిట్ల డ్రామా చేస్తున్నాడు. ఈ డ్రామాలో భాగంగా మొన్న నాకు, నేడు కేటీఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చి ఇబ్బంది పెడుతున్నాడు.

మొన్న నన్ను పిలిచిన నాడు, ఇదే తెలంగాణ భవన్లో కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి సృజన్ రెడ్డి బాగోతాలను ఆధారాలతో సహా బయట పెట్టారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి బాగోతం ఆధారాలతో సహా బయటపెట్టినందుకే కేటీఆర్‌కి నోటీసులు ఇచ్చారు. అట్ల భయపడేది ఉంటే మేము తెలంగాణ ఉద్యమాలు చేసేవాళ్లం కాదు. ప్రాణాలకు తెగించి పోరాడిన నాయకత్వం బీఆర్ఎస్ నాయకత్వం.

ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న బొగ్గు స్కాం పార్ట్ 2.. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం. 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ లో పెద్ద కుంభకోణం జరిగింది. మూడు వేరువేరు సైట్లలో సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టేది ఉంటే తమ అనువాయులకు కట్టబెట్టడానికి, పోటీ తగ్గించడానికి ఎమ్మెస్ఎంఈలు పాల్గొనకుండా ఉండేందుకు మూడు సైట్లు కలిపి 107 మెగావాట్లతో సింగిల్ టెండర్ పిలిచారు..

ఇందులో ఎమ్మెస్ఎంఎల్ఈలు పాల్గొనకుండా, పారిశ్రామికవేత్తలు పాల్గొనకుండా సోలార్ పవర్ ప్లాంట్ ని ఎత్తుకపోవడానికి సైట్ విజిట్ సర్టిఫికెట్ అనే కండిషన్ పెట్టారు. వారు అనుకున్న వారికి 250 కోట్ల రూపాయలు అదనంగా వచ్చే విధంగా ఈ టెండర్లను కట్టబెట్టారు. ఈ టెండర్ను గిల్టీ పవర్ లిమిటెడ్ అనే కంపెనీకి అప్పచెప్పారు. దేశవ్యాప్తంగా సోలార్ పవర్ పై టెండర్లు కొనసాగుతున్నాయి. ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తి చేయడానికి మూడున్నర కోట్లు అవుతుంది.

పైగా భూమి కూడా సోలార్ కంపెనీలదే ఉంటుంది.

ఇక్కడ సింగరేణి భూమిలో సోలార్ ప్లాంట్లు పెట్టి సోలార్ పవర్ ఉత్పత్తి చేసినందుకు ఒక మెగావాటుకు 5 కోట్ల 4 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ఆ కాంట్రాక్టర్కు చెల్లించబోతున్నది. 540 కోట్ల ఈ టెండర్ను వారికి కావాల్సినవారికి కట్టబెట్టారు. సింగరేణి దాదాపు 200 కోట్లు అదనంగా చెల్లించాలి. నీ సోలార్ పవర్ స్కామ్ రామగుండంలో జరిగింది.

### నెంబర్ 3 సోలార్ పవర్ స్కాం.. 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్.

దాదాపు ఏడు కోట్లకు ఒక మెగావాటు సోలార్ పవర్ ఉత్పత్తికి ఈ ప్లాంట్ ను కట్టపెట్టారు.. నేషనల్ ఆవరేజ్ కంటే ఇది డబల్ కాస్ట్. 480 కోట్లకు వారికి కావలసిన కంపెనీకి కట్టబెట్టారు. ఈ కంపెనీకి కూడా సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనలు మార్చడం, తమ అనువాయులకు కట్టబెట్టడం. అక్కడో 250 కోట్లు ఇక్కడ 250 కోట్లు నేరుగా చేతులు మారాయి. 500 కోట్లు అదనంగా చెల్లింపులు జరిగాయి.

రేపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెంలో సింగరేణి హెడ్ ఆఫీస్ కి వెళ్లి రివ్యూ చేస్తున్నారు అని మాకు సమాచారం ఉంది. కిషన్ రెడ్డి రెండేళ్లు బొగ్గు మంత్రిగా ఉన్నా కూడా, ఇప్పటిదాకా పట్టించుకోలేదు. బీఆర్ఎస్ బయట పెడితేనే ఢిల్లీలో ఎమర్జెన్సీ మీటింగ్ అయింది. ఢిల్లీ కిషన్ రెడ్డి గల్లీకి వచ్చి కొత్తగూడెంలో సింగరేణిపై మీటింగ్ పెడుతున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గారికి ఈ కుంభకోణంపై నేను విచారణ జరపాలని డిటైల్డ్ లెటర్ రాస్తున్నాను..

మూడోది సింగరేణిలో ఎక్స్ ప్లోజింగ్ స్కాం. జిలెటిన్ స్టిక్స్ వాడతారు. సింగరేణిలో ఎక్స్ ప్లోజింగ్ కోసం. ఆ జిలెటిన్ స్టిక్స్ కొనుగోలులో 30% రేటు అదనంగా పెట్టి కొనాలని ఒత్తిడి తెచ్చారు. జీవీ రెడ్డి అనే ఒక డైరెక్టర్ 30% ఎక్కువ రేటుకు కొనడానికి నిరాకరిస్తే, ఒత్తిడి చేస్తే చివరికి రాజీనామా చేసి వెళ్లిపోయాడు. తర్వాత ఇంకో డైరెక్టర్ వికె శ్రీనివాస్. ఆయన కూడా నిన్న సంతకం పెట్టను అని నిరాకరిస్తే ఆయనను డైరెక్టర్ నుంచి జీయం పదవికి రివర్స్ చేశారు. ఇలా బెదిరించి భయపెట్టి నిబంధనలు మార్చి కోట్లాది రూపాయల స్కాంకు తెరదీస్తున్నారు..

ప్రకాశం ఖని స్కాం 4 .

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ అనేది పెట్టడం వల్లనే ఈ స్కాం బయటపడింది. ఇక్కడ కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ పెట్టి టెండర్ ని పిలిచారు. ఫిబ్రవరి రెండో తారీఖు లాస్ట్ డేట్ ఉంది. ఇక్కడ కూడా రింగు చేస్తున్నారు. మరి సైట్ విజిట్ విధానం తప్పయితే ప్రకాశం గని టెండర్ ని కూడా రద్దు చేయాలి. 1044 కోట్లతో సైట్ విసిట్ సర్టిఫికెట్ పెట్టి ఈ టెండర్ ని కూడా పిలిచారు కాబట్టి ప్రకాశం గని టెండర్ ని కూడా తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీరాంపూర్ ఓబీ,మరో స్కామ్. స్కాం నెంబర్ 5

శ్రీరాంపూర్ లో ఓబి 600 కోట్ల వర్క్ టెండర్ పిలిచారు. టెక్నికల్ బిడ్ ఓపెన్ చేసి ఫైనాన్షియల్ బిడ్డు కోసం ఏడుసార్లు డేట్ ఇచ్చి వాయిదా వేశారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి చెప్పుడు ఫైనాన్షియల్ బిడ్డును వాయిదా వేయడం ఇలా ఏడుసార్లు జరిగింది. హైదరాబాద్ హోటల్లో ముఖ్యమంత్రి బావమరిది సృజన రెడ్డి సెటిల్మెంట్లు కుదరకపోవడం వల్ల ఏడుసార్లు వాయిదా వేశారు.

ఎందుకు శ్రీరాంపూర్ ఓబీ టెండర్ ఏడుసార్లు వాయిదా పడ్డదో కిషన్ రెడ్డి విచారణ చేపట్టాలి. ఇది కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ తోనే టెండర్లను ఖరారు చేస్తున్నారు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక మొత్తం సైట్ విసిట్ సర్టిఫికెట్ తో 6 ఓబి కాంట్రాక్టర్లకు టెండర్లు పిలిచారు. ఈ ఆరు ఓబి కాంట్రాక్టర్లను వెంటనే రద్దు చేయాలి. సైట్ విజిట్ సర్టిఫికెట్తో టెండర్లను పిలిచిన ప్రతి టెండర్ ను రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

జైపూర్ లో సింగరేణి కడుతున్న థర్మల్ పవర్ ప్లాంట్ లో కూడా అవకుతవకలు జరిగాయి. వాటి మీద కూడా త్వరలో సమాచారం బయట పెడతాం. వాటి మీద కూడా కిషన్ రెడ్డి విచారణ జరిపించాలి. రేవంత్ రెడ్డి.. నీకు నిజాయితీ ఉంటే నీ బావమరిది సృజన్ రెడ్డిపై సిట్ వెయ్యి. సింగరేణి కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

బీజేపీ కిషన్ రెడ్డిని ఒకటే అడుగుతున్నాను కాంగ్రెస్ బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం లేకపోతే, ఇప్పటివరకు పిలిచిన అన్ని టెండర్లు రద్దు చేయాలని, పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. విచారణ సిట్టింగ్ జడ్జితో జరుపుతారో, సిబిఐతో జరుపుతారో మీ ఇష్టం. అన్ని విషయాలు బయటకు తేవాలని డిమాండ్ చేస్తున్నాం.

## వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి



అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమెరికా మరో సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ**

**సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి**

హైదరాబాద్,జనవరి23(అక్షరగళం):

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందని పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు... చేవ చచ్చి పోయింది

మొదటి పేజీ తరువాయి..

ప్రశ్నించారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతోపాటు కేటీఆర్ అరాచకాలను వివరిస్తూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...

ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ టీవీ సీరియల్ ను మించి ఆది అంతం లేకుండా కొనసాగుతూనే ఉంది. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారు. నిజానికి సిట్ అధికారులు సమర్థులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. ఆ పెద్దలు ఎవరిని పిలవమని అడిగితే వాళ్లనే పిలిచి విచారణ చేస్తున్నారు.

నేనడుగుతున్నా.. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు? ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా? లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా? సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పిన. యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి పాలనను కొనసాగించారు.

బ్రిటీష్ పాలన తరహాలో పాలన చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగాయి. రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారు. బెదిరించి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేయించారు. నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసింది. అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి?

రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి? ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా? ఎన్ని ఆస్తులు జప్తు చేశారు? ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు?... స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్షాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? కేసీఆర్ పాలనలో సామాన్యులు మొదలు భిక్షాటన చేసే వ్యక్తులు కూడా ఫోన్ ఉన్నా వాట్సప్ కాల్‌లో తప్ప నార్మల్ కాల్ మాట్లాడలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఇంత దారుణానికి దొంగలను పిలిచి 'మీ ఫోన్ ట్యాప్ చేశారా?'అని విచారణకు పిలవడం ఏంది? అసలు కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో టైం పాస్ విచారణ చేస్తున్నారు. సిట్ అధికారులు మంచి అధికారులు. వాళ్లకు స్వేచ్ఛనిచ్చి విచారణ జరిగేలా చూడాలి. అట్లా కాకుండా ప్రభుత్వ వ్యవహారశైలికి విసిగిపోయి సిట్ నుండి తప్పుకునే ప్రమాదముంది.

నన్ను సిట్ విచారణకు పిలిచి 6 నెలలైంది. మావోయిస్టు జాబితాలో నా నెంబర్ ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని పోలీసులే చెప్పారు. ఆధారాలు కూడా నాకు చూపించారు. అంతెందుకు సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయనే చెప్పారు కదా? సీఎం స్థాయి వ్యక్తి ఆధారాల్లేకుండా మాట్లాడరు కదా? అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు? ఇదంతా డ్రామా.

విచారణకు పిలిచినప్పుడల్లా ఏఐసీసీకి ఎక్కువ ముడుపులు అందుతున్నాయోమో. ఏఐసీసీకి, ఫాంహౌజ్‌కు మధ్య పూర్తి డీల్ కుదరకపోవడంతోనే విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే చర్యలు తీసుకోకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంది? వాళ్లు ఎవరికి చెప్పుకోవాలి?

ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అరెస్టుల పర్వం కొనసాగించండి. తప్పు చేసిన రాజకీయ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయండి. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడతది. లోపాయికారీ ఒప్పందాలతో డ్రామాలు చేస్తే నమ్మేంతటి పిచ్చోళ్లు ఎవరూ లేరు.

మళ్లీ చెబుతున్నా...కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. ఇయాళ కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ దొంగ. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ చేయించింది కేటీఆరే. ఆ దొంగే నీతులు చెబితే నమ్మే పరిస్థితుల్లో నేను లేను.

మంది కొంపలు ముంచి వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడతారా? కేటీఆర్ చేసిన అరాచకాలు ఇంకా మా కళ్ల ముందు కన్పిస్తున్నాయి. ఈ సర్కార్ కు చేతగాదు. బీజేపీని ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపేవాళ్లం. దారుణాలు, అక్రుత్యాలు చేసే వాళ్లకు సొసైటీలో ఏ విధమైన గుణపాఠం చెప్పేవాళ్లమో చూపేవాళ్లం. ఈ ముఖ్యమంత్రికి దమ్ము లేదు. చేతగాదు.

కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే ఆలోచనే లేదు. కాంప్రమైజ్ పాలిటిక్స్ మాత్రమే చేస్తున్నరు. అసలు రేవంత్ రెడ్డికి పౌరుషమే లేదు. డ్రోన్ ఎగరేశారని అరెస్ట్ చేసి, బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే, ఆయనకు చేతగావడం లేదు. మా రక్తం మరుగుతోంది. మా కార్యకర్తలపై అడుగడుగునా లాఠీఛార్జ్ చేసి కేసులు వేధించిన ద్రుశ్యాలు మా కళ్లముందు కన్పిస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చి ఉంటే ఒక్కో లాఠీ దెబ్బకు ఒక్కో గుణపాఠం చెప్పేవాళ్లం.ఫోన్ ట్యాపింగ్ చేసి దేశ భద్రత కోసమేనని చెప్పడానికి సిగ్గు లేదా? మావోయిస్టు జాబితాలో రేవంత్ రెడ్డితోపాటు నా పేరు, జడ్జీల పేర్లు పెట్టారు. మీ అక్రమ దందా కోసం సినిమా నటులను, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు పెడతారా? దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఫోన్ ట్యాపింగ్ పేరుతో జడ్జీల పోన్లను కూడా ట్యాప్ చేసి ఇంకా సిగ్గు లేకుండా దేశ భద్రత అని తప్పించుకోవాలని చూస్తున్నారా? కేటీఆర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ను వాంగ్మూలం గా భావించి పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము రేవంత్ రెడ్డి సర్కార్ కు లేదు. సాక్షాత్తు సీఎంను పట్టుకుని ఎడమ చేతి చెప్పుతో కొట్టాలని ఉందని అంటున్నా, కాంగ్రెసోళ్లకు పౌరుషం లేదు. అధికారం ఉంది కదా..అని కోట్లు దండుకోవడంపై దృష్టి పెట్టారు.

ఫోన్ ట్యాపింగ్ సహా కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాకు చేతగాదని, అసమర్థులమని, చేవ చచ్చినోళ్లమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుని సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తే అప్పుడు కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధం.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

## తెలంగాణ రౌండప్

# ప్రభుత్వ లైసెన్స్ సర్వేలు నియామకం



**కల్వకుర్తి జనవరి 23 (అక్షర గళం):** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలానికి నూతనంగా ప్రభుత్వం లైసెన్స్ సర్వేలను శుక్రవారం నియమించింది సర్వేలుగా శంకర్ జీవన్ రామకృష్ణ రాజేంద్రప్రసాద్ శ్రీను అంజయ్య కళ్యాణ్ చక్రవర్తి నియామికులయ్యారు తహసిల్దార్ రమేష్ జాయినింగ్ రిపోర్టును అధికారికంగా సమర్పించాను తెలంగాణ ప్రభుత్వం భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా సులభతరంగా మార్చేందుకు భూ భారతి పోర్టల్ ద్వారా భూముల కొలతలు నిర్వహించే విధంగా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ లైసెన్స్ సర్వేలను నియమించిందని తహసిల్దార్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూ తగాదారులు తలెత్తకుండా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం లభించనున్నది ప్రభుత్వం నేను నిర్ణయించిన ఫీజుల వివరాలను తహసిల్దార్ వెల్లడించారు.



# మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరాలి

**- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**

**- తాలుక గౌడ సంఘం అధ్యక్షుడు అల్లాజీ గౌడ్, ఉపాధ్యక్షుడు రవి గౌడ్ బిజెపిలో చేరిక**

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీ గౌడ్, ఉపాధ్యక్షుడు గంగా రవి గౌడ్ బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి తల్లోజు ఆచారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై ప్రజలు విసుగు చెందారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజలకు అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహా, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ తల్లోజు విజయ్ కృష్ణ, దివ్య శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు నాయకులు పద్మ ప్రశాంత్, మల్లయ్య, బుచ్చయ్య, మొక్తల వెంకటయ్య, జానయ్య, గోవర్ధన్, విష్ణు చారి, జెనిగల గిరి యాదవ్, వద్దే రాజు, హరినాథ్, లక్య నాయక్, గిరి, శేఖర్, ఎర్రవోలు రాజు తదితరులు ఉన్నారు.



# మృతుడి కుటుంబానికి గంప లక్ష్మయ్య ట్రస్ట్ చేయూత

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన నింగ్యారి కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్ నగర్ డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త శుక్రవారం నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం పూలమాలవేసి సంతాపం తెలిపారు. గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5000 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి నర్సింహా గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బండి మంజుల చంద్రమౌళి, గ్రామ మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఉప సర్పంచ్ బండి గణేష్, బొద్దు కృష్ణయ్య, కాలూరి రమేష్, అరకోటం స్వామి, నింగ్యారి కిషన్, మల్లేష్, పెద్ద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

**- సర్పంచ్ మహేందర్ గౌడ్**

**ఘనంగా కనకదుర్గమ్మ తృతీయ వార్షికోత్సవ వేడుకలు**

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని సర్పంచ్ పాలకుర్ల మహేందర్ గౌడ్ అన్నారు. దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో ప్రతిష్ఠించిన కనకదుర్గ అమ్మవారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. దేవాలయాలు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు తార్కాణాలని, తరచూ దేవాలయాలను సందర్శించడానికి కొంత సమయం కేటాయించాలని ఆయన సూచించారు. వేడుకలలో ఉప సర్పంచ్ బల్వంత్ రెడ్డి, వార్డు సభ్యులు కందికంటి బాలకృష్ణ గౌడ్, కొప్పుల బాలమణి నరసింహ గౌడ్, కంటేకార్ శ్రీను, జెల్ల జంగమ్మ రాములు గౌడ్, ఈర్లపల్లి మహేష్, పంపరి వెంకటయ్య గౌడ్, చిందం బౌరమ్మ, సాప మంజుల శ్రీను, మాజీ సర్పంచ్ లాలికోట నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అద్దాల రాములు గౌడ్, గౌని లక్ష్మయ్య, దేవాలయ నిర్వాహకులు వెంకటయ్య, రమేష్ చారి, మోహన్ గౌడ్ మరియు గ్రామస్తులు, మహిళలు, దుర్గమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ చేస్తున్నా.. అవకాశమివ్వండి

- **నోటిఫికేషన్‌కు ముందే మొదలైన ప్రచారం**
- **ఓటర్లను కలుస్తున్న ఆశావహులు**



**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** పట్టణ బస్టాండ్ సమీపంలోని ఓ వార్డులో అధికార కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న ఓ ఆశావహ అభ్యర్థి శుక్రవారం ఆ కాలనీలోని పలు ఇళ్లను సందర్శించారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటితో పేదలకు కలుగుతున్న లబ్ధిని వివరించారు. మన వార్డులో ఈసారి కౌన్సిలర్ పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించాలని వారిని కోరారు.

గత ఎన్నికల సమయంలో మున్సిపల్ విలీనమైన ఓ వార్డులో మరో ఆశవాహ అభ్యర్థి ఓటర్ల జాబితాను పట్టుకుని ఇంటింటా తిరుగుతున్నాడు. ఓటర్లను అప్యాయంగా పలుకరించి యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నాడు. ఈసారి కౌన్సిలర్ బరిలో ఉన్న తనకు అవకాశమివ్వాలని వారికి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల షెడ్యూల్ ఇంకా రాలేదు. రాజకీయ పార్టీలు ఇప్పటిదాక అభ్యర్థులు ఖరారు పై ప్రకటన చేయలేదు. అయినప్పటికి ఆమనగల్లులో ఆశావహుల ప్రచారం మాత్రం మొదలైంది. ఎన్నికల బరిలో ఉంటున్నామని, తమను ఆదరించాలంటూ ఓటర్ల మద్దతు కూడగట్టుకునే పనిలో పడ్డారు. ఓటర్ల జాబితా పట్టుకుని వార్డుల్లో ఇంటింటా తిరుగుతున్నారు. ఓటర్లను అప్యాయంగా పలుకరిస్తున్నారు. కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నానని చెబుతూ మీ ఓట్లన్ని తనకే వేయాలంటూ కోరుతున్నారు. దీంతో నోటిఫికేషన్‌కు ముందే వార్డుల్లో ప్రచార సందడి కనిపిస్తోంది.

**ఒక్కో వార్డులో కనీసం ఐదుగురు పోటీ**

మున్సిపల్ పరిధిలో మొత్తం 15 వార్డులున్నాయి. ప్రతీ వార్డులో కనీసం ఐదుగురు అభ్యర్థులు పోటీ పడే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తరపున అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. ఆయా పార్టీల తరపున సీట్లను దక్కించుకునేందుకు ఆశావహులు అన్నివిధాలా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వీరితోపాటు ఇండిపెండెంట్లు ఒకరిద్దరు ఉండనున్నారు. ఈ లెక్కన ఒక్కో వార్డుకు ఐదుగురు పోటీపడే అవకాశముంది.

ఓటర్లను కలిసి మద్దతు కోరుతూ..

ఆశావహులు ఆయా వార్డుల్లోని ఓటర్లను కలుస్తున్నారు. కుటుంబంలో ఓటర్లపై ఆరా తీస్తున్నారు. కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నానని, తమను ఆశీర్వదించి అండగా నిలువాలని వేడుకుంటున్నారు. తమను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పిస్తున్నారు. ఇందులో తమకు అనుకూలంగా వచ్చే ఓట్లు ఎన్ని.. అనుకూలంగా మలుచుకునేందుకు అవసరమైన ఓటర్ల ఎంత అనే వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. వారిని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**వెల్దండ జనవరి 23 (అక్షర గళం):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటీం దని అర్హులైన యువత యువకులందరినీ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ఈనెల 25 న ఓటర్ల దినోత్సవం కావడంతో ఈనెల 25 న ఆదివారం ప్రభుత్వ సెలవు కావడంతో ఓటరు దినోత్సవాన్ని శుక్రవారం 23న నిర్వహించారు తహసిల్దార్ కార్తీక్ కుమార్ వివిధ శాఖల అధికారులు విద్యార్థులతో కలిసి వెల్దండ మండల కేంద్రంలోని అవగాహన ర్యాలీ నిర్వహించారు సామూహికంగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశాన్ని భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిందని అన్నారు ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో







సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఎస్సై కురుమూర్తి సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అలీ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆర్ ఐ శంకర్ నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి గిరి కొయ్యల పుల్లయ్య గుద్దేటి నారాయణ గుద్దేటి కిష్టాల్ జంగిలి ఆనంద్ శేఖర్ అనిల్ కుమార్ శివ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో మంచి భవిష్యత్తు

**- డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలోనూ రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు.

కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామపంచా యతీ పరిధిలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామ ఉపసర్పంచ్, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మక్తమాదారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వరప్రసాద్, గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి నర్సింహా గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి గంప వెంకటేష్ గుప్తా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. క్రీడలు ఆడడం మూలాన మానసిక ఆందోళన దూరం అవుతుందని క్రీడల్లో ప్రతిభ చాటితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వారన్నారు. యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహా రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య నాయకులు కిషన్, నరసింహ, స్వామి, లక్ష్మి భాష, శ్రీధర్ నాయక్, మాజీ సర్పంచులు సులోచన సాయిలు, హరిచంద్ నాయక్, లక్ష్మి, కృష్ణ నాయక్, మాజీ ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి, వార్డు సభ్యులు సరిత నాగేష్, యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ గణేష్, రాములు నాయక్, నాయకులు బొద్దు కృష్ణయ్య, ప్రభాకర్, దుర్గం జంగయ్య, కోటియా, రాములు, నరేష్, మర్ల చెన్నయ్య, రమేష్, జలీల్, రాజేందర్, నరేష్, సాయిలు, మల్లేష్, స్వామి, చందు, బాలకృష్ణ, నరేందర్, క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి

**- మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్**

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవాల సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ గ్రామ సర్పంచ్ నర్సింహా గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి దశరథ్ నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలన్నారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులను సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహా, లక్ష్మి భాష, శ్రీధర్



నాయక్, మాజీ సర్పంచులు సులోచన సాయిలు, హరిచంద్ నాయక్, లక్ష్మి కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి, వార్డు సభ్యులు సరిత నాగేష్, యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ గణేష్, రాములు నాయక్, నాయకులు బొద్దు కృష్ణయ్య, ప్రభాకర్, దుర్గం జంగయ్య, కోటియా, రాములు, నరేష్, మర్ల చెన్నయ్య, రమేష్, జలీల్, రాజేందర్, నరేష్, సాయిలు, మల్లేష్, స్వామి, చందు, బాలకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# స్నేహభావం పెంపొందించేందుకే క్రీడలు

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీలో స్నేహభావం పెంపొందించాడినికే క్రీడలు నిర్వహిస్తున్నామని, క్రీడలతోనే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టోర్నమెంట్ ఆర్గనైజర్లు చలిచీమల సతీష్, కొమ్ము ప్రసాద్, నాగిళ్ల లక్ష్మణ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని అయ్యప్ప కొండ ప్రాంగణంలో జబ్బు మహేష్ జ్ఞాపకార్థం మిత్రమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్సిపాలిటీ స్థాయి టోర్నమెంట్ కు సింగల్ విండో సీఈఓ దేవేందర్, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు జెనిగేల గిరి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శుక్రవారం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యా నికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఓటమిని తొలిమెట్టుగా తీసుకుని ముందుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఏనుమల్ల రమేష్, శివ, మహేష్, పవన్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం):** కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామానికి చెందిన నింగ్యారీ కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నర్సింహా గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లు కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడు నింగ్యరీ కృష్ణయ్య కుటుంబానికి 5 వేల



ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ లక్ష్మీ భాష శ్రీధర్ నాయక్ మాజీ సర్పంచులు సులోచన సాయిలు, హరిచంద్ నాయక్, లక్ష్మీ కృష్ణ నాయక్, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, వార్డు సభ్యులు సరిత నాగేష్, యాదయ్య మాజీ ఉపసర్పంచ్ గణేష్, రాములు నాయక్, నాయకులు బొద్దు కృష్ణయ్య, ప్రభాకరు దుర్గం జంగయ్య కోటియా, రాములు, నరేష్, మర్ల చెన్నయ్య, రమేష్, జలీల్, రాజేందర్, నరేష్, సాయిలు, మల్లేష్, స్వామి, చందు, బాలకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ నూతన సిఐగా రఘువీరా రెడ్డి

**వెల్దండ, జనవరి 23 (అక్షర గళం):** వెల్దండ మండల సీఐగా రఘువీరారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ రెండు సంవత్సరాలుగా సీఐగా పనిచేస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి మల్టీ జోన్ కు బదిలీ కాగా నల్గొండ జిల్లా జిల్లాలోని డిసిఆర్బిలో పనిచేస్తున్న రఘువీరారెడ్డి వెల్దండ సీఐగా బదిలీపై







ఇక్కడికి వచ్చారు సీఐ రఘువీరారెడ్డి మాట్లాడుతూ వెల్దండ వంగూరు చారగొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. నూతన సీఐ రఘువీరారెడ్డికి బదిలీపై వెళుతున్న విష్ణువర్ధన్ రెడ్డి వెల్దండ ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు

# నూతన డిప్యూటీ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజేపీ నాయకులు

**కీసర,జనవరి 23,(అక్షర గళం) :** ఘట్కేసర్ సర్కిల్ కు గత నెల నూతన డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నైపథ్యంలో సోమవారం నాగారం డివిజన్ పరిధిలోని బిజేపీ పార్టీ




పలువురు ప్రముఖులు పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాగారం మున్సిపల్ పరిధిలో గతంలో కమిషనర్ గా విధులు నిర్వహించినారని గుర్తు చేసుకుంటూ అదేవిధంగా గ్రేటర్ పరిధిలోకి విలీనం చేసిన నాగారం డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని, అదేవిధంగా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడుపరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి,జూపల్లి నరేష్,సురేందర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేరుశెనగకు భారీగా పెరిగిన మద్దతు ధర

## ఆనందంలో రైతులు

**కల్వకుర్తి జనవరి 23 (అక్షర గళం):** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కు వేరుశనగ రైతులు శుక్రవారం తాము పండించిన వేరుశనగను విక్రయించేందుకు మార్కెట్కు తీసుకువచ్చారు వేరుశనగ మద్దతు ధర 10200 పెరగడంతో రైతులు ఆనందపడ్డారు. గత రోజులుగా రైతులు వ్యవసాయం మార్కెట్కు వేరుశనగ పంటను తీసుకు వస్తున్నారు అయితే గతంలో కంటే వేరుశనగ మద్దతు ధర భారీగా పెరిగింది. వేరుశనగ 317.40



క్వింటాలు తీసుకురాగా గరిష్ట ధర 10200 కనిష్ట ధర 9369 మోడల్ ధర 10200 నిర్ణయించారు. మార్కెట్కు 36 మంది వేరుశనగ రైతులు రాగా 1058 బస్తాలు వచ్చినట్లు అదేవిధంగా కందులు మూడు క్వింటాలు రాగా గరిష్ట ధర 7009 కనిష్ట ధర 7009 మోడల్ ధర 7009 మార్కెట్కు వచ్చిన ఒక రైతు ఆరు బస్తాలు తీసుకువచ్చినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ పేరుతో రాజకీయ కక్ష సాధింపు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి



**వెల్దండ, జనవరి 23 (అక్షర గళం):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల మీద రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడుతూ వస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి విమర్శించారు. ముఖ్యంగా ప్రధాన ప్రతి పక్షమైన బిఆర్ఎస్ పార్టీనీ రాజకీయంగా ఎదుర్కోకొనే దమ్ము ధైర్యం లేక ఫోన్ టాపింగ్ సాకుతో రాజకీయ కక్షలకు రేవంత్ రెడ్డి పాల్పడుతున్నాడని చెప్పవచ్చు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గారిని సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం) ఫోన్ టాపింగ్ పేరుతో విచారణకు పిలవడం రాజకీయ కక్ష సాధింపులు భాగమేనని చెప్పవచ్చు. మొన్నటికి మొన్న హరీష్ రావు గారిని నేడు కేటీఆర్ గారిని విచారణ పేరున డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు, కెటిఆర్ ,హరీష్ రావు ప్రజల పక్షాన నిరంతరం, నిత్యం ప్రజా సమస్యల మీద పోరాడుతుండడంతో, దీనిని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ గానీ , కాంగ్రెస్ గవర్నమెంట్ గానీ, మంత్రులు గానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గానీ జవాబు చెప్పే స్థితిలో లేకపోవడం ఈ వ్యవహారానికి పాల్పడుతున్నారని చెప్పవచ్చు. అలాగే సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో జరిగిన అవినీతిని బయట పెట్టడంతో, బొగ్గు కుంభకోణాన్ని పక్కదారి పట్టించడానికే సిట్ వ్యవహారాన్ని ముందుకు తీసుకొచ్చారని చెప్పవచ్చు. ఇవాళ ప్రజాభివృద్ధిని పక్కనపెట్టి, గత ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలకు తిలోదకాలు ఇచ్చి రాజకీయ కక్షలకు పాల్పడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే పనులే ఈ ప్రభుత్వం చేస్తుంది. పేద ప్రజలను, రైతులను,కార్మికులను విస్మరించింది. ఇవాళ అవినీతికి హద్దు లేకుండా పోయింది. కమిషన్ల కోసమే కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజా వ్యతిరేక పనులు చేపడుతుందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సీనియర్ నాయకులు జంగిలి నిరంజన్, పోలే అశోక్,ఎకుల శ్రీను, బర్కం గణేష్, గోరేటి దశరథం,అన్వర్ పాషా, మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు





# పబ్బాతి ఆంజనేయ స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలి

## పూర్ణావతి మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### భక్తుల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తా

**కల్వకుర్తి జనవరి 23 (అక్షర గళం):** పబ్బాతి ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని అనుగ్రహం ప్రతి ఒక్కరికి కలగాలని ప్రజలంతా సుఖశాంతులతో జీవించే విధంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉర్కొండ మండలం ఊరుకొండ పేట శ్రీశ్రీశ్రీ పబ్బాతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పబ్బాతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారి పూర్ణావతి మహోత్సవంలో పాల్గొని స్వామివారి సన్నిధిలో దర్శనం చేసుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకొని అర్చకులచే స్వామివారి



ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తులు సౌకర్యార్థం త్రాగునీటి కోసం 6వ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి




ఆలయ సిబ్బంది మారుతీరావు వరలక్ష్మి అర్చకులు దత్తాత్రేయ శర్మ శ్రీనివాస శర్మ ప్రవీణ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు వెంకటమ్మ బంగారయ్య ఆంజనేయులు వెంకటమ్మ మల్లేష్ రమేష్ రజిత చంద్రశేఖర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


# నాగారం కీర్తి ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## జీవితంపై విరక్తితో బాధపడుతున్న వ్యక్తికి ఊపిరి పోసిన కీర్తి హాస్పిటల్ వైద్యులు

**కీసర,జనవరి 23,(అక్షరగళం):** శుక్రవారం అరుదైన వ్యాధితో జీవితంపై విరక్తితో బాధపడుతున్న వ్యక్తికి నాగారంలోని కీర్తి హాస్పిటల్ వైద్యులు ఊపిరి పోశారు. వివరాలు ఇలా.కాప్రా మండలంలోని జెమ్మిగడ్డ ప్రాంతానికి చెందిన కిష్టయ్య (50),కొన్ని సంవత్సరాలుగా మూత్ర విసర్జన సమయంలో అనేక ఇబ్బందులు పడుతూ,గురువారం నాగారం కీర్తి ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ అయ్యాడు, హాస్పిటల్ డాక్టర్ నవీన్ గౌడ్, ఆధ్వర్యంలో బాధితుడికి వైద్యపరీక్షలు నిర్వహించగా కిడ్నీలు చెడిపోయి మూత్రసంచిలో పెద్దరాయి ఏర్పడిందని నిర్ధారణకు వచ్చారు. బాధితునికి డా. దీపక్ బచ్చు (యూరాలజిస్ట్)డా. రంజిత్ (యండి, అనస్థీషియా)డా. శ్రవీణ్ గౌడ్ (జనరల్ సర్జన్) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సుమారు మూడు గంటలు శస్త్ర చికిత్సలు చేసి క్రికెట్ బంతి సైజులో ఉన్న300 గ్రాముల రాయిని తొలగించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ గౌడ్







మాట్లాడుతూ...కిడ్నీలోని రాళ్ళు భరించలేని నొప్పిని కలిగిస్తాయి,దీని ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతింటాయి బాధితునికి కిడ్నీ చేడి పోవడంతో మూత్ర నాళం ద్వారా మూత్ర విసర్జన జరిగి మూత్ర సంచి ప్రాంతంలో పెద్ద రాయి ఏర్పడిందని,ఇలా రాయి ఏర్పడడం చాలా మందిలో కొందరికి ఇలా జరుగుతుందని దానిని తొలగించడం చాలా అరుదని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ లో కీర్తి హాస్పిటల్ డైరెక్టర్ సత్యం గౌడ్,హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# సెరినిటీ పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

## ముఖ్య అతిథిలుగా విచ్చేసిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**కీసర, జనవరి 23,(అక్షర గళం):** వసంత పంచమి రోజు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తే.... వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిష్యత్ లో అమ్మ వారి కృప తో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని నాగారం,రాంపల్లి సెరినిటి పాఠశాల ల వ్యవస్థాపకులు నోముల వసంత తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ...వసంత పంచమి పుణ్యతిథి,శుభప్రదం అని సరస్వతి దేవి పూజ చేయటం, సరస్వతి దేవి మంత్రాలు చదవటం, చదువు కునే పిల్లలు తమ మనసు లోని కోరికలు అమ్మ వారికీ చెప్పు కుంటే అవితప్పకుండా నెరవేరతాయని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో అమ్మ వారి కృపాకటాక్షాలు అందరికి లంబించాలని అభిలషించారు. మాఘమాసంలో వచ్చే వసంత పంచమి వేడుకలు ను నాగారం సెరినిటి పాఠశాల రాణీరుద్రమ దేవి




ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యం పంతులు ఆధ్వర్యంలో ముగ్గురు వేదపండితుల మంత్రోచ్ఛారణ తో, తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం,వేద పండితుల ఆశ్వీర్వచనం కన్నులపండుగ గా జరిగాయి. అనంతరం కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ...సాక్షాత్తు సరస్వతి మాత వసంత పంచమి రోజు జన్మించనదని, అంత పవిత్రమైన రోజు అక్షరాభ్యసం చాలా



విశిష్టత కల్గి ఉండటం వలన చాలా మంది తల్లి దండ్రులు తమ పిల్లలకు, బాసర, వర్గల్, విజయవాడ లాంటి పుణ్య క్షేత్రాలలో చేయిస్తారని,అలాగే అంతదూరం వెళ్ళలేని వారికి అమ్మ వారి ఆశీస్సులు అందజేయాలనే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ఉపాధ్యాయులను తల్లి దండ్రులను అభినందించారు.



తెలుగు దిన పత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

నిజం..నిర్భయంగా

గ్రేటర్ - హైదరాబాద్





# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత

### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### యాచారంలో అరైవ్ అలైవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమం

**యాచారం, అక్షరగళం:** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు సేఫ్టీ అవగాహనా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో ముఖ్యఅతిధిగా హాజరై అనంతరం బస్టాండ్‌లో యువత, ఆటో డ్రైవర్లు వాహన దారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని, రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా భావించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్జిత వేగ పరిమితులను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు వినియోగం చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని, చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజు జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకుని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోలీసులు ప్రజల కోసం అంకితభావంతో పని చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయం చేసే



వారికి పోలీసులు గౌరవం అందిస్తున్నారని, ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కేపివి రాజు, యాచారం, ఇబ్రహీంపట్నం, మంచాల, గ్రీన్ ఫార్మా ఠాణా సీఐలు నందిశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధు, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసీ శేఖర్ గౌడ్, రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, బిలకంటి శేఖర్ రెడ్డి, మస్కు నర్సింహ్మా, సర్పంచులు మస్కు అనిత శరణం, ముచ్చర్ల సుగుణ సంపత్, కొర్ర అరవింద్ నాయక్, దెంది రాంరెడ్డి, బాసాని బుచ్చిరెడ్డి, సపావట్ కిషన్ నాయక్, మారేడుపల్లి నరేందర్ రెడ్డి, నాయకులు కోరే జగదీష్ రావు, చింతుల్ల చిత్తారి, వరికుప్పల సుధాకర్, మోటే శ్రీశైలం, యేట్టి లక్ష్మయ్య, జయప్రకాశ్, నడ్డి విజయ్ కుమార్, చింతుల్ల ప్రసాద్, గోపలి పవన్ కుమార్, వాహనాదారులు, ప్రజలు తదితరులున్నారు.

# ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని తక్షణమే ప్రారంభించాలి

### కొంపల్లి సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్‌కి వినతి


**అక్షరగళం, కుత్బుల్లాపూర్:** సుభాష్‌నగర్ డివిజన్‌లో ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని తక్షణమే ప్రారంభించాలని కొంపల్లి సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ ను ఆకుల సతీష్ టీం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుభాష్‌నగర్ 130 డివిజన్‌లోని భవానీనగర్ ప్రాంతంలో రోడ్లు తవ్వి తిరిగి రోడ్లు వేయకుండా అధికారులు తీవ్రంగా ఆలస్యం చేయడంపై స్థానికులు అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్డు పనులు శాంక్షన్‌లో ఉన్నప్పటికీ, పనులు ఇంతవరకు ప్రారంభించలేదని ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా రోడ్డును కబ్జా చేసిన వ్యక్తి డాక్యుమెంట్లను పరిశీలించి, లేఅవుట్ ప్రకారం రోడ్డు కబ్జాపై హైడ్రా కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. సమస్య లేని ప్రాంతాల్లో కనీసం 80 మీటర్ల వరకు రోడ్డు , డ్రైనేజీ పనులు వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి కి అక్కడికక్కడే ఫోన్ ద్వారా కోరడమే కాకుండా, రోడ్డు వేయకుండా ప్రజలను ఇబ్బంది పెడితే ప్రజల



ఇబ్బందుల దృష్ట్యా ఎంతవరకైనా వెళ్తామని తెలుపగా వారు తక్షణమే పరిశీలించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, పాండు, శ్యామ్ రెడ్డి,రవి, స్థానిక బస్తీ నాయకులు పాల్గొన్నారు.

# బాధితుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**యాచారం, అక్షరగళం:** మండల పరిధిలోని మల్కిజ్ గుడా గ్రామానికి చెందిన మలిగ ఎట్టయ్య యాచారం ఎాఃఎ బ్రాంచ్ లో




ఖాతా కలిగి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో బీమా కట్టారు. ఆయన గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ మాన్య నాయక్, గ్రామ సర్పంచ్ దేరంగుల శంకర్ తో కలసి బాధితుడి కుటుంబానికి 2 లక్షల బీమా చెక్కును అందజేశారు. ప్రతి బ్యాంక్ ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో బీమా కుటుంబానికి ధీమాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్, నారయ్య, శ్రీకాంత్ రెడ్డి, బీమా కౌన్సిలర్లు, వెంకటేష్, బర్ల మల్లేష్, రఫియా తదితరులున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, అక్షరగళం:**

చెట్ల కొమ్మలు, విద్యుత్ మరమ్మతుల కారణంగా మండలంలోని నల్లవెల్లి, మంథన్ గౌరెల్లి గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ ఓ ప్రకటనలో తెలిపారు. నల్లవెల్లి సబ్ స్టేషన్ పరిధిలోని మంథన్ గౌరెల్లి కోళ్ల ఫారాలు, రైస్ మిల్లులు, వ్యవసాయ పొలాలకు ఉదయం 10 నుండి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అయన తెలిపారు.

విద్యుత్ వినియోగదారులు, రైతులు, విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు




# గోపాల్‌నగర్‌లో పార్కును కాపాడిన హైడ్రా

### 3300 గజాల స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్

**అక్షర గళం, కూకట్ పల్లి:** పార్కులు, రహదారుల కబ్జాలపై హైడ్రా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గత కొన్ని రోజులుగా ఆక్రమణలు తొలగిస్తూ వస్తున్న హైడ్రా శుక్రవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలోని గోపాల్‌నగర్‌లో 3300 గజాల పార్కును కాపాడింది. 148 నుంచి 155 వరకూ ఉన్న సర్వే నంబర్లలో 92.21 ఎకరాల మేర గోపాలనగర్ పేరిట లే ఔట్ వేశారు. 1980లో వేసిన ఈ లే ఔట్‌లో 1200లకు పైగా ప్లాట్లున్నాయి. ఇందులో పార్కులకోసం 3 చోట్ల భూమిని అప్పట్లే లే ఔట్ వేసిన వారు కేటాయించారు. ఇప్పటికే 2 చోట్ల దాదాపు ఆక్రమణలకు గురి కాగా.. మూడో పార్కు కూడా కబ్జాలకు గురౌతోందని గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్కు స్థలం కబ్జా అవుతున్నట్టు నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ ఆదేశాలతో శుక్రవారం పార్కులో వేసిన షెడ్డును తొలగించింది. పార్కు చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. గోపాల్‌నగర్‌లో పార్కులను కాపాడాలని సంబంధిత శాఖలకు అనేక సంవత్సరాలు విన్నపాలు చేశాం.. కాని ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికే రెండు పార్కులు అన్యాక్రాంతం అయ్యాయి. ఇంత పెద్ద లే ఔట్‌లో పార్కులు లేక.. ప్రాణ వాయువు అందక అవస్థలు పడుతున్నామని మొత్తుకున్నా ఫలితం లేదు.. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం.. పార్కును కాపాడుతూ ఫెన్సింగ్ వేశారు. లేకుంటే ఈ పార్కు కూడా అన్యాక్రాంతమయ్యేది‘ అని గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. హైడ్రా చర్యలను అభినందించారు.



# వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

### కన్నుల పండువగా శ్రీవారి కల్యాణ మహోత్సవం

**అక్షరగళం, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట కొండపై వెలసిన కలియుగ ఇష్టదైవం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి 55 వ బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వసంత పంచమి సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో వేద పండితులు స్వామివారికి అభిషేకము, ధ్వజారోహణము, హోమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీవారి కల్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. శ్రీ వారి కళ్యాణాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించుకుని తిరు కళ్యాణాన్ని తిలకించారు.. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ దంపతులు,వారి కుటుంబ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆయన సతిమణి, బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్,బిఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి, కృష్ణ గౌడ్,తోపాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్య నిర్వహణాధికారి కృష్ణమాచార్యులు,చైర్మన్ కానుగంటి నరేందర్ రెడ్డి, ధర్మకర్తల మండల సభ్యులు అతిథిలకు



సాదరంగా ఆహ్వానం పలికారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, ధర్మకర్తలు, సిబ్బంది తగిన ఏర్పాటు చేశారు. స్థానిక జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ.బి.వెంకటేశం, ఎస్ఐ.వినయ్ నేతృత్వంలో ఆలయ సమీపంలో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు నిఘాతో పోలీసు సిబ్బంది పర్యవేక్షించారు. అనంతరం జగద్గిరిగుట్ట కొండపై గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం సాయంత్రం స్వామివారి పల్లకిసేవ(ఊరేగింపు)కార్యక్రమం ఉంటుందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా,స్థానిక వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయ పౌండర్ చైర్మన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా,చైర్మన్ నేతి శంకర్ గుప్తా,అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా,వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్తా, ధర్మకర్తలు బుచ్చి రెడ్డి, వేణు గౌడ్, రవీందర్, రాజు, సునీత, శ్రీనివాస్ చారి, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, పిల్లి ఆంజనేయులు, మాధవి రెడ్డి, సంజీవ్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, చంద్రకళ, అనిత రెడ్డి, రజిత, గఫ్ఫార్, శ్రీనివాస్ , ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

**- పాపిశెట్టి రాము**

**- ఘనంగా వసంత పంచమి వేడుకలు**

ఆమనగల్లు, జనవరి 23 (అక్షర గళం): ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు వచ్చే పిల్లలను క్రమ శిక్షణతో పాటు విద్యా బుద్ధులు నేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము అన్నారు. శుక్రవారం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాపిశెట్టి రాము హాజరై సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి ఉన్నత విద్యా వంతులుగా ఎదగాలని ఆశీర్వదించారు. అనంతరం పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. పాఠశాల పిల్లలకు క్రమ శిక్షణతో పాటు విద్యా అందించాలని కోరారు. కార్యక్రమంలో సూర్యలక్ష్మి కాటన్ మిల్ జీఎం సాయి బాబు, విద్యా పీఠం వక్త బ్రహ్మాచారి, పాఠశాల అధ్యక్షులు మంచుకొండ చంద్రశేఖర్,



ఉపాధ్యక్షులు దొంతు సత్యనారాయణ, కార్యదర్శి కె విశ్వేశ్వర్, బావండ్ల అంజయ్య, పూజారి నాయనాచార్యులు మరియు ఉపాధ్యాయురాలు కవిత, భువనేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌కు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**అక్రమ కేసులకు భయపడేది లేదు**

కల్వకుర్తి జనవరి 23 (అక్షర గళం): బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పిలుపు మేరకు కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉప్పల వెంకటేశ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ఎత్తున తెలంగాణ భవన్ కు తరలి వెళ్లారు బిఆర్ఎస్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ని అక్రమంగా ఫోన్ టైపింగ్ కేసులో సిట్ విచారణ నేపథ్యంలో ఉప్పల వెంకటేష్ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి వాహనాలు సమకూర్చుకొని భారీ సంఖ్యలో బిఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు



పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే కేటీఆర్ ను ఫోన్ టాపింగ్ కేసులో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి భయపడేది లేదని కాంగ్రెస్ వ్యతిరేక విధానాలను ఎండగడతామని ఉప్పల వెంకటేశ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దారముని గణేష్ సుశీల భీమయ్యగౌడ్ రవి కృష్ణ శేఖర్గౌడ్ సురేష్ ప్రభాకర్ యాకూబ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి చట్టం వర్తించదా?

**- మిగతా వారికి చట్టం వర్తిస్తుందా?**

**- కేసీఆర్ సచివాలయం వెళ్లట్లేదు అన్నారు.. ఇప్పుడు మీరు వెళుతున్నారా?**

**- సినిమా వాళ్ళు ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ పని చెబుతారు**

**- ప్రభాస్ సినిమా కి టికెట్ ధర పెంచడానికి సమయం లేదట**

**- రేవంత్ పాలనపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఫైర్**



హైదరాబాద్,(అక్షర గళం): నా 35 సంవత్సరాల జీవితం లో ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదు. రాష్ట్రంలో విచిత్రమైన ప్రభుత్వం ఉంది. రేవంత్ కి అతి చిన్న వయస్సులో ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది. ప్రజలకు మంచి చేయాలి. అలా కాకుండా రాష్ట్రంలో విచిత్ర పాలన ఉంది. తుగ్లక్ రాజ్యం లో ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లోని అవినీతి బయటికి తీస్తే, ఎవరు బయట ఉండే వాళ్లు కాదు. మంత్రుల ఫోన్ లు ట్యాప్ చేస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రికి మంత్రులకు మధ్య సయోధ్య లేదు. బొగ్గు కి సంబంధించిన ఆధారాలు హరీష్ రావు బయట పెట్టగానే సిట్ నోటీసులు ఇచ్చారు.

ఇష్టం వచ్చినట్టు చేస్తా అంటే ప్రభుత్వం దీర్ఘకాలికంగా ఉండదు. రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టైనా కట్టారా? మేము చేసినవి ప్రారంభిస్తున్నారు తప్ప? సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి లో ఇంచార్జ్ మంత్రికి- లోకల్ మంత్రులకు గొడవ. పాలనను గాలికొదిలి ప్రతిపక్ష పార్టీ పై దృష్టి పెడితే మీరే నష్టపోతారు. కేసీఆర్ సచివాలయం వెళ్లట్లేదు అన్నారు. ఇప్పుడు మీరు వెళ్తున్నారా? కమాండ్ కంట్రోల్ కట్టిన పర్పస్ కాకుండా ఇష్టం వచ్చిన విధంగా వాడుకుంటున్నారు.

ఫోన్ ట్యాపింగ్ అనేది రాజకీయ నాయకులకు సంబంధం ఉండదు. అధికారుల చేతిలో ఉంటుంది. వాళ్ళు ఏ ముఖ్యమంత్రి, మంత్రులకు చెబుతారు? గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం పైగా సీట్లు గెలుచుకున్నాం. 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని ఇవ్వకుండా బీసీలను మోసం చేశారు. పరిపాలన మంచిగా ఉంటేనే ప్రభుత్వాన్ని ప్రజలు యాక్సెప్ట్ చేస్తారు. పండుగ లకు సరుకులు తెచ్చుకోవడానికి పేదల దగ్గర డబ్బులు ఉండటం లేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు.

ఫోర్త్ సిటీ భూమి ఎక్కడ ది? అది ఫార్మా కోసం మాత్రమే వాడాలి. లేదంటే ఆభూమి తిరిగి ఆ రైతులకే ఇవ్వాలి. హిల్ట్ పాలసీ తో దోపిడి కి శ్రీకారం చుట్టారు. చేప పిల్లకు ఈత నేర్పినట్లు కాంగ్రెస్ వాళ్ళు మాట్లాడుతున్నారు. ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం లో సంతోషంగా ఉన్నారా? లేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో సంతోషంగా ఉన్నారా అనేది ప్రజల వద్ద కి వెళ్తే తెలుస్తుంది.

కేటీఆర్, హరీష్ రావు నోటీసులు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికే నష్టం. మీలా పారిపోయే వాళ్ళం కాదు. ఏ విచారణ కి అయిన మేము సహకరిస్తాం. పదేళ్లలో మీలా మేము ఉంటే మీరు అధికారంలోకి వచ్చే వా రా? మీరు ఏమి అభివృద్ధి చేసినం అని చెప్పే సమయం లో కేసీఆర్ ఫోటో పెట్టుకోవాలి. ప్రభుత్వం ఎప్పుడూ పోతది అని ప్రజలు చూస్తున్నారు. ముఖ్యమంత్రి పై ఏదో ఆవేశంలో అన్న మాటకు నాపై కేసు పెట్టారు. రేవంత్ రెడ్డి కి చట్టం వర్తించదా? మిగతా వారికి చట్టం వర్తిస్తుందా? రేవంత్ ప్రభుత్వం లో ఫోన్ ట్యాప్ కావడం లేదని ఒక్క మంత్రి, ఎమ్మెల్యే చెప్పండి.
కేంద్ర ప్రభుత్వంలో అయినా ఫోన్ ట్యాపింగ్ చేస్తారు.

ఎన్టీవీ జర్నలిస్ట్ లను అరెస్ట్ చేసిన రోజు నేను కమాండ్ కంట్రోల్ కి వెళ్తే హాలిడే అన్నారు. పోలీసు లకు హాలిడే ఉంటదనీ ఆ రోజే తెలిసింది. ఓ పత్రిక డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పై వార్త వేస్తే ఎందుకు సిట్ వేయలేదు? ప్రజలు అందరు కుండ బద్దలు కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. సినిమా వాళ్ళు ఎన్నికల టైమ్ లో కాంగ్రెస్ పని చెబుతారు. ప్రభాస్ సినిమా కి టికెట్ ధర పెంచడానికి సమయం లేదట. మంత్రికి తెలియకుండా టికెట్ ధరలు పెంచారు. దావోస్ పర్యటన పెట్టుబడులు వస్తాయని చెబుతున్నారు. అవి రావు.

## కాంగ్రెస్ పార్టీ పాలన గాలికి వదిలేసింది

**- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**

హైదరాబాద్,(అక్షర గళం): కాంగ్రెస్ పార్టీ పాలనను గాలికి వదిలేసిందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఆరోపించారు. తెలంగాణ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రెండేళ్ల పరిపాలనకు కాంగ్రెస్ పార్టీకి ఏదైనా శీర్షిక పెట్టదల్చుకుంటే , నోటీసుల సర్కార్, నోటి దుల సర్కార్ అని పేరు పెటొచ్చు. మూర్ఖత్వంతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెడుతున్నారు. పగ , ప్రతీకారలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అనాగరిక భాషతో బిఆర్ఎస్ నాయకులకు తిట్టడమే సరిపోతోంది. ఫ్యూచర్ సిటీ పేరుతో బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ల్యాండ్ బ్రోకర్ గుణం...ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి పోవడం లేదు. మేథోమధనం చేసే ఆలోచనే రేవంత్ రెడ్డి లేదు. రాష్ట్రంలో బొగ్గు కుంభకోణం కుదిపేస్తోంది .. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలిచే అవకాశాలు లేవు. మున్సిపల్ ఎన్నికల్లో మా నాయకులు ప్రచారం చెయ్యకుండా , రాజకీయ విషపు క్రీడ రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడు. తెలంగాణ ఉద్యమంలో

పునాది రాళ్ళు హరీష్ రావు, కేటీఆర్. సచివాలయం స్క్రిప్ట్‌తో విచారణల పేరుతో బిఆర్ఎస్ నాయకులను నోటీసులు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల కోట్ల కుంభకోణం పై ... రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఎందుకు వెయ్యడం లేదు. సిట్ లు... కేవలం ప్రతి పక్షాల నాయకుల మీదనేనా. కేటీఆర్, హరీష్ రావు కుటుంబాలని వేధించేందుకే సిట్ లు. దుర్మార్గమైన , దార్షీకపాలన కొనసాగిస్తున్నారు. ఓటేసిన పాపానికి ప్రజలు దారుణంగా నష్ట పోతున్నారు. చంద్ర బాబు నాయుడు సృష్టించిన , రాజకీయ నయీం రేవంత్ రెడ్డి... అ ని శ్రీనివాస్ ధ్వజం ఎత్తారు.

## సిట్ విచారణ అంటూ కాలక్షేపం

**బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

అక్షర గళం, కుత్బుల్లాపూర్: సింగరేణిలో జరిగిన బొగ్గు స్కామ్ గురించి దేశమంతా చర్చనీయం కావడంతో నిజాలు బయటకు వస్తాయేమో అని భయపడి సిట్ విచారణ అంటూ కాలక్షేపం చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు , మాజీ కౌన్సిలర్ నర్సిరెడ్డి శ్రీనివాస్



రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యం, వరుస స్కాంల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సిట్ నోటీసులు అంటూ , అనవసర విచారణలు చేస్తుందన్నారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పలేకే ఈ అక్రమ నోటీసులు.... అనవసర విచారణలు....మొన్న హరీష్ రావు కి.....నేడు కేటీఆర్ కి అని అన్నారు. ఇది రాజకీయంగా ఎదుర్కోలేక కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమేనని అన్నారు. ఇది డైవర్షన్ పాలిటిక్స్ విచారణ మాత్రమే కానీ కేసులో ఎం పస లేదన్నారు. మీరు ఎన్ని నోటీసులు ఇచ్చిన, ఎన్ని విచారణలు చేసిన మా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారన్నారు. వారికి మా కార్యకర్తలం ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.

## మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు

**చెప్పడానికి..చేయడానికి ఏమిలేక విమర్శలు**

**ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్**



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్‌మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కొ?న్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు. జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు.

## కేరళలో ఎన్డీయే వైపు మొగ్గు చూపుతున్న పట్టణ దళితులు

**-కేరళ అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల పోకడలపై 'పీపుల్స్ పల్స్' అధ్యయనం**

ఒకప్పుడు మూకుమ్మడిగా సిపిఎంకు మద్దతుదారులుగా పరిగణించే కేరళలోని షెడ్యూల్ కులాల వారి ఓటు 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వేగంగా చీలికలకు గురవుతున్నట్లు ఓటర్ల నాడిపై హైదరాబాద్ కు చెందిన పరిశోధనా సంస్థ 'పీపుల్స్ పల్స్' జరిపిన అధ్యయనంలో వెల్లడైంది.

చారిత్రాత్మకంగా శక్తివంతమైన కుల సంఘాలతో ప్రభావితమయ్యే "దళిత ఓటు" ఇప్పుడు మూడు ప్రముఖ వర్గాలుగా విడిపోతోంది: పట్టణ ఆశావహులు బిజెపి నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే) వైపు కదులుతున్నారు.

రాష్ట్ర సంక్షేమ నిరాశల తర్వాత యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)కి తిరిగి వస్తున్న గ్రామీణ సమూహం, లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డిఎఫ్)కి ఇప్పటికీ మద్దతు ఇస్తున్న కుంచించుకుపోతున్న కానీ విశ్వాసపాత్రమైన వర్గాలు కనిపిస్తున్నాయి. ఈ విభజన సంక్లిష్టమైన కుల ఉపవిభాగాలు, సైద్ధాంతిక పునర్వ్యవస్థీకరణలు, లక్ష్యంగా చేసుకున్న రాజకీయ వ్యాప్తి నుండి ఉద్భవించింది.

ఈ పరిణామాలు ఎన్నికల ఫలితాలను పునర్నిర్వచించగల నిర్ణయాత్మక మార్పును సూచిస్తుంది. ఈ మార్పుకు కేంద్రంగా ప్రముఖ కులసంఘాలు ఉన్నాయి. పున్నాల శ్రీకుమార్ నేతృత్వంలోని కేరళ పులాయర్ మహా సభ (కేపీఎంఎస్), కేరళలోని అతిపెద్ద ఎస్సి సమూహం అయిన పులాయ కమ్యూనిటీని సూచిస్తుంది. సాంప్రదాయకంగా వామపక్షాలతో జతకట్టిన, 2018 "మహిళా గోడ"లో కీలక పాత్ర పోషించిన కేపీఎంఎస్, 2021 నుండి ఎల్డీఎఫ్ నుండి దూరంగా ఉంటుంది. అగ్రవర్ణ కులాలలో ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఈడబ్ల్యుఎస్) 10% రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని విమర్శించింది. కేపీఎంఎస్ తన దూరాన్ని కొనసాగిస్తే లేదా యూడీఎఫ్ లేదా ఎన్డీయేతో జతకట్టినట్లయితే, కున్నత్తూర్, మావెలిక్కర వంటి కీలక నియోజకవర్గాలలో ఎల్డియే తన పట్టును కోల్పోవచ్చు.

పొయ్కెల్ అప్పచన్ స్థాపించిన ప్రత్యక్ష రక్ష దైవ సభ (పిఆర్డీఎస్), పతనంతిట్ట, కొట్టాయంలోని కురవ, ఇతర ఉపకులాలలో పాతుకుపోయింది. ఇది కూడా విభజనకు గురైంది. ఎల్డిఎఫ్ కు మద్దతు ఇచ్చే దాని ప్రధాన వర్గం, ఒక ముఖ్యమైన చీలిక ఎన్డీయేలో చేరింది.

బిజెపి అప్పచన్‌ను హిందూ సంస్కర్తగా చిత్రీకరించడం ద్వారా ఆకర్షించింది. లౌకిక తొలగింపు, మత మార్పిడిపై ఆందోళనల ప్రభావంతో ఈ విభజన, అదూర్, మావెలిక్కర వంటి నియోజకవర్గాలను యుద్ధభూమిలుగా మార్చింది. పరయ, సాంబవ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చేరమ సాంబవ అభివృద్ధి సంఘం (సీఎస్డీఎస్), ఎల్డిఎఫ్ పులయులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, రిజర్వేషన్లను ఏకస్వామ్యం చేస్తోందని ఆరోపిస్తోంది. ఉప-వర్గీకరణ, "క్రీమీ లేయర్" మినహాయింపులను సమర్థిస్తూ 2025 సుప్రీంకోర్టు తీర్పుతో ఉత్తేజితమై, సిఎసిడిఎస్ ఇప్పుడు యూడీఎఫ్, ఎన్డీయేలకు మద్దతు ఇస్తుంది. రెండూ సంస్కరణలకు హామీ ఇస్తున్నాయి. తరూర్, చెలక్కర వంటి సన్నిహిత పోటీలలో వారి మద్దతు నిర్ణయాత్మకంగా నిరూపించబడవచ్చు.

### ఓటర్లలో మార్పుకు తిరువంతపురమే సాక్షి

తిరువనంతపురం ఇటీవలి రాజకీయ మార్పు ఈ మార్పులను సూచిస్తుంది. చేస్తుంది. నగర కార్పొరేషన్‌లో ఎన్డీయే అపూర్వమైన విజయం సాధించింది. 101 వార్డులలో 50 గెలుచుకుని 45 సంవత్సరాల ఎల్డిఎఫ్ పాలనను ముగించింది. కేంద్ర సంక్షేమ పథకాల ద్వారా ఎస్సి ఆధిపత్య ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఈ విజయం సాధించింది. స్థానిక సిపిఎం లనెట్‌వర్క్‌లను దాటవేస్తుంది.

వివి రాజేష్, ఆర్. శ్రీలేఖ వంటి ఎన్డీయే అభ్యర్థులు వెట్టువన్ల వంటి అణగారిన ఉప-కులాల మద్దతుతో సాధించిన విజయాలు, వ్యూహాత్మక, కేంద్రీకృత ప్రచారం ప్రభావాన్ని చూపుతాయి. ఎన్డీయే మొత్తం ఓట్ల వాటా ఎల్డిఎఫ్ కంటే కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ, కీలక వార్డులలో దాని ప్రభావవంతమైన కేంద్రీకరణ భవిష్యత్ పట్టణ ప్రచారాలకు ఒక నమూనాను ఏర్పాటు చేసింది.

ఈ విచ్ఛిన్నం ఎల్డిఎఫ్ పట్ల విశ్వసనీయత సంక్షోభాన్ని సృష్టించింది. కొల్లం కార్పొరేషన్ వంటి బలమైన ప్రదేశాలలో నష్టాలు దాని ప్రధాన కార్మిక-తరగతి స్థావరం నుండి డిస్‌కనెక్ట్‌ను సూచిస్తున్నాయి. కేపీఎంఎస్ కి చెందిన శ్రీకుమార్ వంటి విమర్శకులు



ఎల్డిఎఫ్ ఇప్పుడు "ఉన్నత కులాల ప్రభుత్వం" అని వాదిస్తున్నారు. అయితే కుల గణనను నిలిపివేయడం డేటా వామపక్షాలు దళిత ప్రాతినిధ్యం కంటే ఉన్నత వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందనే అనుమానాన్ని రేకెత్తించింది.

ఎల్డిఎఫ్ లోని అంతర్గత గతిశీలత కూడా విషయాలను క్లిష్టతరం చేస్తుంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కొత్త మంత్రి ఓ ఆర్ కేలు వయనాడ్‌లో గిరిజన మద్దతును బలోపేతం చేస్తారని భావిస్తున్నారు. కానీ దక్షిణ ట్రావెన్‌కోర్‌లోని ఎస్సి సమూహాలతో సాంస్కృతిక అంతరాలను ఎదుర్కొంటున్నారు.

పులయ ఆధిపత్యం కలిగిన పట్టికజాతి క్షేమ సమితి (పికెఎస్) గిరిజన నాయకులు ఎస్సి వర్గాల నిర్దిష్ట ఆందోళనలతో, ముఖ్యంగా రిజర్వేషన్లు, భూమి హక్కులకు సంబంధించి సంబంధం లేకుండా ఉన్నారని భావిస్తోంది.

### దళితులలో బిజెపి పురోగతి పట్ల సిపిఎం ఆందోళన

ఇంతలో, సీనియర్ ఎల్డిఎఫ్ నాయకుడు, దళిత ఆలయ పూజారుల తరపు న్యాయవాది కె. రాధాకృష్ణన్ సంకీర్ణానికి సైద్ధాంతిక వ్యాఖ్యాతగా ఉన్నారు. ఆయన దళితులలో బిజెపి పురోగతిని మనువాడి (ఉన్నత కుల) ఆధిపత్యాన్ని పునరుద్ధరించే ప్రయత్నంగా చూపుతున్నారు. ఎస్సి వర్గాలలో ఎన్డీయే ప్రభావాన్ని ఎదుర్కోవడానికి "లౌకిక రక్షణ ర్యాలీలు" జరిపేందుకు చూస్తున్నారు.

పికెఎస్ కూడా అస్తిత్వ సవాలును ఎదుర్కొంటుంది. వ్యవసాయ సంఘాలు, వర్గ పోరాటంపై దాని దృష్టి, వైట్ కాలర్ రంగంలో వ్యవస్థ, పకతలో అవకాశాలను కోరుకునే యువ, విద్యావంతులైన ఎస్సి ఓటర్లకు అంతగా సంబంధం లేదు. ఉప-వర్గీకరణకు సుప్రీంకోర్టు మద్దతు ఇవ్వడంతో, పులయాల ఆధిపత్యంలో ఉన్న పీకేఎస్ సంస్థ, 'క్రీమీ లేయర్' మినహాయింపులను వ్యతిరేకిస్తూనే, తమకు మద్దతు ఇచ్చే పరయ, వెట్టువన్ సభ్యులను సంతృప్తిపరచాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది అంతర్గత ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిని సొమ్ము చేసుకోవడానికి బీజేపీ ఆసక్తిగా ఉంది.

యుడిఎఫ్‌లో, 2025లో కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) అధ్యక్షుడిగా సన్నీ జోసెఫ్ నియామకం "రెయిన్‌బో కూటమి"ని నిర్మించే ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. దళిత నాయకులను ఉన్నతీకరించడం ద్వారా, ఎస్‌సి కార్మికులను ప్రభావితం చేసే వ్యవసాయ, వన్యప్రాణుల సమస్యలను పరిష్కరించడం ద్వారా, జోసెఫ్ ఏ సమూహాన్ని దూరం చేయకుండా క్రైస్తవ, నాయర్, దళిత ప్రయోజనాలను ఏకం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

కెపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, అనుభవజ్ఞుడైన ఎంపి కోడికున్నిల్ సురేష్, పరయ, చెరమర్ వర్గాలలో తన ప్రభావాన్ని ఉపయోగించి సిపిఎంను పులయ ప్రయోజనాల ఆధిపత్యంలో ఉన్నట్లు చిత్రీకరిం చారు. కాంగ్రెస్‌ను మైనారిటీ ఎస్సీ సమూహాలకు ఛాంపియన్‌గా నిలబెట్టారు. ఎస్సి పరిసరాల్లో ఎల్‌డిఎఫ్ గృహనిర్మాణ ప్రాజెక్టు వైఫల్యాలను విమర్శిస్తూ సురేష్ లక్షిత ప్రచారాలకు నాయకత్వం వహించారు.

ఎ.పి. అనిల్ కుమార్, వి.డి. సతీసన్ వంటి ఇతర యుడిఎఫ్ నాయకులు సమగ్ర దళిత అభివృద్ధి కోసం "గాంధీ గ్రామం" వంటి చొరవలను పునరుద్ధరించారు. ఇటీవలి స్థానిక ఎన్నికలలో యుడిఎఫ్ స్థానాన్ని బలోపేతం చేస్తూ ప్రత్యక్ష ప్రయోజనాలను అందించడానికి రాష్ట్ర అధికారాన్ని దాటవేశారు. "దళిత ప్రగతి సమావేశం 2025" వంటి ఉన్నత స్థాయి సంఘటనలు జాతీయ దళిత నాయకులతో పొత్తులు ఏర్పరచుకోవడానికి దోహదం చేసాయి.

శబరిమల బంగారు దొంగతనం వంటి అవినీతి కుంభకోణాలపై పునరుజ్జీవించిన దళిత కాంగ్రెస్ కూడా ఎల్డిఎఫ్ పై పోరాడింది. ఇది ఎస్సి ఓటర్ల మతపరమైన భావాలను ఆకర్షిస్తుంది. అదే సమయంలో, ఎన్డీయే, ఉప-వర్గీకరణ, సాంస్కృతిక గుర్తింపు వాగ్దానాల కారణంగా వామపక్షాల నుండి దూరమైన వెట్టువన్ సమాజాన్ని ఆకర్షిస్తూ సాంప్రదాయ ఎజావా మద్దతుకు మించి తన పరిధిని విస్తరిస్తోంది.

సెలీనా ప్రక్కనం నేతృత్వంలోని దళిత మానవ హక్కుల ఉద్యమం (డిహెచ్ఆర్ఎం) వంటి సమూహాలు ప్రధాన స్రవంతి రాజకీయ చట్రాలను తిరస్కరిస్తాయి. అంబేద్కరిజం, బౌద్ధమతంలో పాతుకుపోయిన ఒక ప్రత్యేకమైన దళిత గుర్తింపు కోసం వాదిస్తున్నాయి. వారి ఉనికి చిన్నదే అయినప్పటికీ, దళిత సమస్యలు నిర్లక్ష్యంకు గురైన నియోజకవర్గాలలో నిరసన ఓట్లు లేదా నోటా కోసం డిమాండ్ చేస్తూ ఉండడంతో, ఒకప్పుడు ఎల్డిఎఫ్ దృఢమైన మద్దతుగా ఉంటున్న ఎస్సిలలో విభజనకు దారితీస్తుంది.

కేరళ 2026 ఎన్నికల వైపు కదులుతున్నప్పుడు, ఈ ధోరణులు అల్లకల్లోలమైన రాజకీయ దృశ్యాన్ని సూచిస్తున్నాయి. ఎల్డిఎఫ్ ఒకప్పుడు దృఢంగా ఉన్న ఎస్సి స్థావరం సైద్ధాంతిక ప్రవాహం, కుల విభజనల కారణంగా కోతను ఎదుర్కొంటోంది. యుడిఎఫ్, ఎన్డిఏ రెండింటికీ, ప్రభావవంతమైన, సమ్మిళిత సంకీర్ణాలను నిర్మించడం చాలా కీలకం. కానీ విజయానికి వాగ్దానాల కంటే ఎక్కువ అవసరం. ఈ విచ్ఛిన్నమైన నేపథ్యంలో, ఒకప్పుడు వామపక్షాల బలమైన కోటగా ఉన్న ఎస్సీ ఓటు కేరళ భవిష్యత్తును నిర్ణయించగలదు. నిజమైన సమానత్వం కోసం డిమాండ్లు టోకెన్ హావభావాల కంటే ప్రాధాన్యతనిస్తాయి.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# బొగ్గు అక్రమాలను దేశం దృష్టికి తీసుకువెళతాం

**- రేవంత్ అవినీతి పాలనను ఢిల్లీ స్థాయిలో ఎండగడతాం**

**- ఎంపీ వద్దిరాజు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్**




హైదరాబాద్:సింగరేణి బొగ్గు గనుల టెండర్లలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలను పార్ల మెంటులో లేవనెత్తి కాంగ్రెస్ అసమర్థ పాలనను దేశం దృష్టికి మరోసారి తీసుకువస్తామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాలలో ఉన్న సింగరేణి సంస్థను కేసీఆర్ తన పదేళ్ల పాలనలో సంస్కరించి లాభాల బాట పట్టించారన్నారు.

ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం శాసనసభలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు.సిట్ పేరిట బీఆర్ఎస్ అగ్ర నాయకులకు నోటీసులు జారీ చేస్తూ కార్తీక దీపం, చక్రవాకం టీవీ ఎపిసోడ్స్ మాదిరిగా పాలకులు డ్రామాలు చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగుతో పోలీసులకు తప్ప, పాలకులకు సంబంధం ఉండదని, దేశ భద్రత దృష్ట్యా ఇది వారి విధి నిర్వహణలో భాగం మాత్రమేనని చెప్పారు. కాళేశ్వరం, గొర్రెల స్కాం, ఈ-ఫార్ములా కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తూ నాటకాలాడుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని, కాంగ్రెస్ సర్కార్ అసమర్థతను అర్థం చేసుకుని ఛీదరించుకుంటున్నారని అన్నారు. రిజర్వేషన్స్ 42% పెంచుతామని మోసం చేసిన కాంగ్రెస్ పాలకులపై బీసీలు మంటతో ఉన్నారని, తగిన శాస్తి తప్పదని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బమ్మెర రాంమూర్తి, లింగంపల్లి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ అయినా వదిలిపెట్టం!

- ఏ పొక్కలో దాక్కున్నా, సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొచ్చి విచారిస్తం
- చట్టాన్ని అతిక్రమించి పని చేసే అధికారులు, పోలీసులకు మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరిక
- రేపు అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. మీకు ఏమాత్రం సహకరించం.
- మీ సొంత డబ్బులతో, సొంత లాయర్లను పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని వాఖ్య
- జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్ రావు




హైదరాబాద్: రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్న అధికారులను సిట్ లో పెట్టి మా మీద ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులు అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తే, ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తే ఎవర్ని వదిలి పెట్టే ప్రశ్నే లేదు. చట్టాన్ని అతిక్రమించినా, న్యాయబద్దంగా వ్యవహరించకపోయినా, తప్పుడు లీకులు ఇచ్చినా ఆ పోలీసులను వదిలిపెట్టేది లేదు.

అంతకు అంత అనుభవిస్తారు. జాగ్రత్త ఆలోచించుకోండి. రిటైర్ అయినా మిమ్మల్ని వదిలిపెట్టం రేపు అధికారంలోకి వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మీకు సహకరించదు. మీ సొంత డబ్బులతో, సొంత లాయర్లను పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అందుకే చట్టబద్దంగా న్యాయబద్దంగా వ్యవహరించండి.

దావోస్ నుంచి రేవంత్ రెడ్డి ఇచ్చే డైరెక్షన్ లో కాదు, చట్ట ప్రకారం వ్యవహరించండి. తప్పుడు సూచనలు, తప్పుడు ఆదేశాలను పాటించి చట్టాన్ని అతిక్రమిస్తే దానికి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గం.

కుట్రలతో బిఆర్ఎస్ నాయకులను బెదిరించాలని చూస్తున్న రేవంత్ పన్నాగం ఇది. మేం తప్పు చేయలేదు, ఎవరికి భయపడేది లేదు. కేటీఆర్ ధైర్యంగా వెళ్లారు. అనేక సందర్భాల్లో బిఆర్ఎస్ నాయకులపై దుష్ప్రచారం జరిగింది. ఆరోజు ఎందుకు కేసులు పెట్టలేదు?.మహిళల ఆత్మాభిమానం దెబ్బతీస్తే, కేటీఆర్ మీద సోషల్ మీడియాలో, టీవీల్లో, పత్రికల్లో వార్తల రాయిస్తే ఏం చేశారు?. రేవంత్ రెడ్డి మీద కూడా అధికారులు విచారణ జరిపించాలి. అన్ని విషయాలు బయటకు రావాలి.

# పాల్వంచ బిడ్డ.. ప్రపంచ వేదికపై గర్జన

**- దావోస్‌లో డాక్టర్ మధుసూదన్ రెడ్డి సరికొత్త చరిత్ర**

దావోస్ (స్విట్జర్లాండ్) / పాల్వంచ: తెలంగాణలోని మారుమూల ప్రాంతమైన పాల్వంచలో ఒక సాధారణ ఉపాధ్యాయునిగా, విద్యావేత్తగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఒక వ్యక్తి, నేడు ప్రపంచ ఆర్థిక వేదిక పై దేశం గర్వించేలా అద్భుతాలు సృష్టిస్తున్నారు. విలిన్ బయో మెడ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి యదమకంటి, స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 56వ ప్రపంచ ఆర్థిక సదస్సులో దాదాపు రూ. 2,200 కోట్ల భారీ పెట్టుబడుల ఒప్పందాలతో అందరి దృష్టిని ఆకర్షించారు.

**కేఎల్ఆర్ సంస్థల నుంచి దావోస్ వరకు..**

డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం పాల్వంచలోని ప్రసిద్ధ కేఎల్ఆర్ విద్యా సంస్థల నుంచి ప్రారంభమైంది. తన మామగారు, దివంగత డాక్టర్ కె. లక్ష్మారెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా, ఆ సంస్థల సెక్రటరీగా ఆయన ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. పాల్వంచలోని ఆ మట్టిలో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదక్షతే నేడు తనను ఈ స్థాయికి చేర్చాయని ఆయన గర్వంగా చెబుతుంటారు. "పాల్వంచలో కేఎల్ఆర్ సంస్థల సెక్రటరీగా నేను నేర్చుకున్న పాఠాలే నేడు దావోస్‌లోని ఈ గ్లోబల్ బోర్డ్‌రూమ్‌లలో నిర్ణయాలు తీసుకోవడానికి నాకు ధైర్యాన్ని ఇచ్చాయి" అని డాక్టర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

**మహారాష్ట్రలో రూ. 2,100 కోట్ల 'ఫార్మా సిటీ'**

స్విట్జర్లాండ్‌కు చెందిన 'స్కా గ్రూప్ ఏజీ' ద్వారా మహారాష్ట్ర ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారు.

నాసిక్‌లో ఇంటిగ్రేటెడ్ ఫార్మా సిటీ: రూ. 2,100 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో నాసిక్‌లో భారీ ఫార్మా హబ్‌ను నిర్మిస్తున్నారు.

ఉపాధి: ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 4,850 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

కీలక పాత్ర: ఈ భారీ ప్రాజెక్టులో విలిన్ బయో మెడ్ లిమిటెడ్ ప్రధాన భాగస్వామిగా వ్యవహరించనుంది.




**కేరళలో రూ. 100 కోట్ల మెడికల్ హబ్**

మెడికల్ డివైజ్ తయారీ రంగంలో కేరళ ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి రూ. 100 కోట్ల ఒప్పందం చేసుకున్నారు. దీని ద్వారా మరో 200 మందికి ఉపాధి లభించనుంది. కేరళ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. రాజీవ్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

**ఖతార్ ప్రభుత్వంతో చర్చలు**

అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఖతార్ దేశానికి చెందిన పెట్టుబడిదారులతో కూడా డాక్టర్ రెడ్డి చర్చలు జరిపారు. విలిన్ బయో మెడ్ సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు.

పాల్వంచ గడ్డపై ఒక సామాన్య నేపథ్యం నుంచి మొదలై, నేడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వంటి అగ్రనేతల సమక్షంలో భారీ ఒప్పందాలు కుదుర్చుకునే స్థాయికి ఎదిగిన డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం తెలుగు వారందరికీ స్ఫూర్తిదాయకం.

# రైల్వే ప్రయాణికులకు అలర్ట్

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ ప్లేస్‌లు మార్పు

హైదరాబాద్, అక్షరగళం: సికింద్రాబాద్ కు వెహికిల్స్ పైన వెళ్తున్న వారికి దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ స్టేషన్ అధికారులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నందున ప్రయాణీకులకు పార్కింగ్ స్థలాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. సౌకర్యాలు మెరుగుపరచడం, స్టేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా దాదాపు రూ.714.73 కోట్ల వ్యయంతో స్టేషన్ అభివృద్ధి పనులు చేస్తున్నారు. పునరాభివృద్ధిలో భాగంగా, స్టేషన్ ప్రాంగణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, వాహనాల రాకపోకలను సజావుగా సాగించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వద్ద పార్కింగ్ సౌకర్యాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. కేవలం పికప్ , డ్రాప్ లను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు అధికారులు.

ప్లాట్‌ఫారమ్ నంబర్ 10 వైపు, అనధికార పార్కింగ్, వాహనాల అడ్డంకులను నివారించడానికి యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్ అమలు చేయబడింది. ఈ జోన్‌లోకి ప్రవేశించే ప్రయాణీకులకు 15 నిమిషాల వరకు ఉచిత పికప్, డ్రాప్ సౌకర్యం ఉంటుంది. ఆ తర్వాత పార్కింగ్ స్థలంలో పార్క్ చేయని వాహనాలపై అదనపు ఛార్జీలు వసూలు చేస్తారు. రైళ్లు ఎక్కడానికి, ప్రయాణికుల రాకపోకలకోసం, పార్కింగ్ ప్రయోజనాల కోసం ప్లాట్‌ఫామ్ నెం. 10 వైపున ఉన్న బేస్‌మెంట్‌లో వాహనాలకు తగినంత పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నం.10 బేస్‌మెంట్ లో ఉన్న అనుమతించబడిన పార్కింగ్ స్థలాల కోసం ఆమోదించబడిన పార్కింగ్ చార్జీలు కింది విధంగా ఉన్నాయి.

**పార్కింగ్ ఛార్జీలు:**

నాలుగు చక్రాల వాహనాలు (ఫోర్ వీలర్ వెహికిల్స్) మొదటి రెండు గంటల లోపు ఉంటే రూ. 40/. ఆ తర్వాత మరో గంట లేదా అంతకంటే తక్కువ సమయం ఉన్నా అదనంగా రూ. 20/-.

మోటార్ సైకిల్/స్కూటర్/ ద్విచక్ర వాహనం మొదటి రెండు గంటలు లేదా అంతకు లోపల ఉంటే రూ. 25. ఆ తర్వాత మరో గంట ఉంటే రూ. 10 అదనంగా వసూలు చేస్తారు. బై- సైకిల్ కు మొదటి రెండు గంటలకు రూ. 5 ఉండగా మరో గంట ఎక్కువ అయితే అదనంగా రూ. 2 వసూలు చేస్తారు.

**50 శాతం పనులు పూర్తి:**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రెనొవేషన్ పనులు దాదాపు 50 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టును డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రయాణికులకు ప్రపంచస్థాయి



సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సౌకర్యాలలో ప్లాట్‌ఫామ్ నంబర్ 1 వైపు మల్టీలెవెల్ కార్ పార్కింగ్ సౌకర్యం, ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు బేస్‌మెంట్ పార్కింగ్, పార్కింగ్ సామర్థ్యాన్ని పెంచడం, వాహనాల కదలికను క్రమబద్ధీకరించడం, స్టేషన్‌లో ప్రయాణీకులకు, సందర్శకులకు మెరుగైన సౌకర్యాన్ని ఏర్పాటుచేయడం వంటివి ఉంటాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనుల దృష్ట్యా, స్టేషన్ వద్ద ఎటువంటి ఇబ్బంది లేని ట్రాఫిక్ మూమెంట్ కోసం అనధికార పార్కింగ్ వలన విధించే ఓవర్- స్టే ఛార్జీలను నివారించడానికి ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు ఏర్పాటుచేసిన బేస్‌మెంట్ పార్కింగ్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని రైలు వినియోగదారులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

# హైదరాబాద్ అభివృద్ధిలో మరింత వేగం

**మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం**

హైదరాబాద్, అక్షరగళం: ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నంబర్-12లో ఉన్న ఎన్బీటీ నగర్‌లో రూ.8.5 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. నగరంలోని ఖరీదైన ప్రాంతంలో ఈ స్థాయి సౌకర్యాలతో ఫంక్షన్ హాల్ నిర్మించడం సాధారణ విషయం కాదని మంత్రి అన్నారు. బస్తీ వాసుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ హాల్‌ను నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ద్వారా స్థానిక ప్రజలకు వివాహాలు, మహిళా సంఘాల సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, విద్యార్థుల పాఠశాల కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. గత పదేళ్లుగా కార్పొరేటర్‌గా, మేయర్‌గా వందల అభివృద్ధి పనులు చేసినా, ఈ హాల్ మేయర్ గద్వాల విజయలక్ష్మి జీవితంలో తీపి జ్ఞాపకంగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే ఈ హాల్ బస్తీ వాసులకు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు.

ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని చెప్పారు. గతంలో దొడ్డు బియ్యం సరఫరా జరిగేదని, ఇప్పుడు 100 శాతం సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గుడిసెల నుంచి భవనాల వరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని గుర్తు చేశారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలు బలంగా ఉన్నాయని, హైదరాబాద్‌లోనూ ప్రతి మహిళ సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ముఖ్యమంత్రి ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నిన్న ఇదే ప్రాంతంలో పార్కును ప్రారంభించామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

హైదరాబాద్ అభివృద్ధి ముఖ్యమంత్రి విజన్‌తో మరింత వేగం పుంజుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అంతర్గత రోడ్ల




నిర్మాణం, జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనంతో అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నగరానికి అదనపు నీరు రాకపోయినా, ఇప్పుడు గోదావరి ఫేజ్-2 ద్వారా నగరానికి నీళ్లు తీసుకొస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గోదావరి, కృష్ణ, సింగూరు నీళ్లతో హైదరాబాద్ దాహార్తి తీర్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ బలమురి వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జోనల్ కమిషనర్ ప్రియాంక తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించే నైతిక హక్కు సజ్జనార్, శివధర్ రెడ్డికి లేదు

- ఈ కేసును విచారించే అధికారం సజ్జనార్ కు లేదు
- సజ్జనార్‌పై 7 కేసులు ఉన్నాయి... ఆయన సిట్ చీఫ్‌గా ఉండటం ఏమిటి? ?
- ఆనాడు ఉన్న పోలీస్ అధికారులను విచారణ చేయాలి.
- తెలంగాణ సంపదను నైనీ కోల్డ్ బ్లాక్ దోచుకుంటుంది
- కాంగ్రెస్ పార్టీ నాయకులు తుపాకులు పెట్టీ పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్నారు
- కేంద్రంలో కూడా ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని అమిత్ షా చెప్పగలరా?
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




హైదరాబాద్: దేశ భద్రత కోసం, రాష్ట్ర భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఒక పోలీస్ అధికారిగా ఫోన్ ట్యాపింగ్ విషయం నాకు తెలుసు. అత్యంత గోప్యంగా ఉంచాల్సిన ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని రేవంత్ రెడ్డి బజారున పడేశాడు.

10 యేండ్లలో కేసీఆర్ పాలన అద్భుతంగా ఉంది. తెలంగాణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని, కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ సంపదను పక్క రాష్ట్రాలకు రేవంత్ రెడ్డి కట్టబెడుతున్నాడు. దీని పై వీరోచితంగా కేటీఆర్, హరీష్ రావు పోరాటం చేస్తున్నారు. ఈ పోరాటంలో భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. కేటీఆర్, హరీష్ రావు పైన అక్రమ కేసులు పెట్టిన మడమ తిప్పకుండా వీరోచితంగా పోరాడుతున్నారు. తెలంగాణ సంపదను నైనీ కోల్డ్ బ్లాక్ దోచుకుంటుంది.. దీని పై బిఆర్ఎస్ మాట్లాడితే డైవర్ట్ పాలిటిక్స్ రేవంత్ రెడ్డి చేస్తున్నాడు.. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కూల్చివేసింది. దీన్ని డైవర్ట్ చేసేందుకు కమిషన్ వేశారు.

ఈ- ఫార్ములా ఈ కార్ రేస్ సిట్ పేరుతో కేటీఆర్ కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు. ఫోన్ ట్యాపింగ్ కేసు లేకున్న సిట్ పేరుతో కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ చట్ట బద్దంగా జరుగుతుంది.

బ్రిటిష్ కాలం నాటి నుంచి దేశ భద్రత కోసం టెర్రరిస్టుల నెంబర్స్ ను ట్యాపింగ్ చేస్తారు. దేశ భద్రత కోసం ట్యాపింగ్ చేయొచ్చు అని చట్టమే చెప్తుంది.దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేయొచ్చు అని ఆనాడు ఉన్న ప్రధాని మన్మోహన్ సింగ్ అధికారికంగా చెప్పాడు. దేశ భద్రత కోసం పార్లమెంట్ వేదికగా ఫోన్ ట్యాపింగ్ చేయొచ్చు అని మన్మోహన్ సింగ్ చెప్పారు.

మన్మోహన్ సింగ్ కు ఉన్న స్టేచర్ రేవంత్ రెడ్డికి ఉందో లేదో తెలంగాణ ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్ గోప్యంగా పోలీసులు మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేస్తారు. ఈ విషయం పై ఏ రాష్ట్రంలో చర్చ జరగడం లేదు. ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఎలా ఉంటుందో ఏ రాజకీయ నాయకుడుకి తెలియదు.

హోం మంత్రికి కూడా...ఎస్ఐబి ఆఫీస్ ఎక్కడో ఉంటుందో తెలియదు. అంత రహస్యంగా ఇంటిలిజెన్స్, ఎస్ఐబి వ్యవస్థలు ఉంటాయి.

రేవంత్ రెడ్డి వికృత క్రీడలకు ...అలాంటి వ్యవస్థలను రేవంత్ రెడ్డి దిగజార్చారు. ప్రమోషన్ ల కోసం రేవంత్ రెడ్డి వికృత క్రీడలకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెస్ట్ హౌస్ లలో దోపిడి చేస్తున్నారు. తుపాకులు పెట్టీ పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్నారు. ఇవ్వన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయట పెడుతుంటే, కుట్ర పూరితంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన కేసులు.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో 350 మందినీ విచారించారు. అందులో ఎక్కడ ఫోన్ ట్యాపింగ్ జరగలేదని విచారణలో తేలింది. విచారణ సమయంలో పోలీస్ కానిస్టేబుల్ ను బెదిరించారు. అయిన ఏ ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ నాయకుల పేర్లు చెప్పలేదు.కావాలనే మరోసారి సిట్ ఏర్పాటు చేశారు.. బిఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించేందుకు, అక్రమ సిట్ ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు.

సజ్జనార్ సిట్ అధికారిగా ఉన్నారు. ఈ కేసును విచారించే అధికారం సజ్జనార్ కు లేదు. సజ్జనార్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించే నైతిక హక్కు సజ్జనార్ , శివధర్ రెడ్డి లకు లేదు. విచారణ చేస్తే, ఇప్పుడున్న మంత్రులను విచారించాలి, మంత్రుల అక్రమాలు ఎక్కువయ్యాయి.

చట్టపరంగా మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగం జరిగినట్లు అనుమానం ఉంటే, ఆనాడు ఉన్నటువంటి పోలీస్ అధికారులను విచారణ చేయాలి. నాయకులకు ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎటువంటి సంబంధం ఉండదు.

ప్రజల గొంతుకగా రాజీలేని పోరాటం చేస్తుంటే, బిఆర్ఎస్ నాయకుల పైన అక్రమ కేసులు పెడుతున్నారు. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల గొంతుకగా రాజీలేని పోరాటం చేస్తూనే ఉంటాం. విచారణల పేరుతో బిఆర్ఎస్ నాయకుల గుండెలు ఎన్నిసార్లు చీల్చిన, విచారణ అధికారులకు ఒకే ఒకటి కనిపిస్తుంది. తెలంగాణ ప్రజలు, అభివృద్ధి మాత్రమే.

రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో.. పోలీస్ అధికారులు బలికాకండి. కేటీఆర్ ను విచారణకు పిలవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. దేశ భద్రత కోసం 9 వేల ఫోన్లు ట్యాప్ చేశామని ఆనాడు ప్రధాన మంత్రి మన్మోహన్ సింగే.. చెప్పారు.

లోతైన విచారణ జరిగితే సజ్జనార్ పైన జరగాలి. ఎందుకంటే, సజ్జనార్ పై 7 కేసులు ఉన్నాయి. ఆయన సిట్ చీఫ్ గా ఉండటం ఏమిటి? కేంద్రం లో కూడా ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని అమిత్ షా చెప్పగలరా? కాంగ్రెస్ బీజేపీ కుమ్మక్కైనందువల్లే రేవంత్ దౌర్జన్యాల మీద బీజేపీ మాట్లాడటం లేదు

# బండి సంజయ్‌వి చిల్లర రాజకీయాలు

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ఫైర్**

హైదరాబాద్, అక్షరగళం: కేంద్ర మంత్రి బండి సంజయ్ అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ తీవ్రంగా విమర్శించారు. గురిగింజ కింద నలుపు తెలియనట్లుగా వ్యవహరిస్తూ బండి సంజయ్ వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పాల్త్ కేసు అన్న విషయం చిన్న పిల్లాడికీ అర్థమవుతోందని పేర్కొన్నారు. దావోస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే బండి సంజయ్ మాటల్లో ప్రతిఫలిస్తున్నాయని శ్రావణ్ ఆరోపించారు. సిరిసిల్లలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ చెబుతున్నారని, అది తాను స్వయంగా చూశారా అని ప్రశ్నించారు. ఆర్ఆర్ ట్యాక్స్ తెలంగాణలో నడుస్తోందని ప్రధాని మోదీనే చెబుతున్నారని, అయినా బండి సంజయ్‌కు చెవులు వినిపించడం లేదా అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

బండి సంజయ్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఈ విషయం ప్రధానికి తెలిస్తే మంచిదని అన్నారు. ఏఐసీసీ నిధులు ఫామ్ హౌస్‌కు వెళ్తున్నాయని బండి సంజయ్ ఆరోపిస్తున్నారని, ఆయన ఫామ్ హౌస్ దగ్గరే పడుకుని గమనిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. కేంద్రమంత్రిగా ఉన్న వ్యక్తి ఏం మాట్లాడుతున్నాడో కూడా అర్థం కావడం లేదని విమర్శించారు. బహుజన వర్గాలకు చెందిన జర్నలిస్టులపై కేసులు పెడుతున్నారని, అడ్డమైన ఆరోపణలు చేస్తున్న బండి సంజయ్‌పై మాత్రం కేసులు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. అమ్మలు, అక్కలు మాట్లాడినట్టుగా బండి సంజయ్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగితే కేంద్రంతో కలిసి విచారణ ఎందుకు జరిపించడం లేదని నిలదీశారు.




పరిపాలన చేయడం చేతకాక బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని, కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. గాంధీ భవన్ ప్రాసిక్యూషన్ అవుతుందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై గౌరవంతో తమ నాయకులు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ విచారణకు హాజరయ్యారని దాసోజు శ్రావణ్ స్పష్టం చేశారు.

# ష్.. అందాలతో చెమటలు పట్టిస్తున్న లేడీ బాస్ !

టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అందం, అభినయం తో ఆకట్టుకుంటూ తమకంటూ ఒక పేరు దక్కించుకున్న హీరోయిన్స్ చాలామందే ఉన్నారు. అలాంటి వారిలో హీరోయిన్ నేహా శెట్టి కూడా ఒకరు. మొదటిసారి ప్రముఖ దిగ్గజ దర్శకుడు పూరీ జగన్నాథ్ కుమారుడు ఆకాష్ పూరీ నటించిన 'మెహబూబా' చిత్రం ద్వారా హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైంది నేహా శెట్టి. ఈ సినిమా సక్సెస్ కాకపోయినా తన యాక్టింగ్ తో.. అందంతో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత నటించిన చిత్రాలు పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ డీజే టిల్లు సినిమాతో భారీ క్రేజ్ సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇందులో సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటించగా.. నేహా శెట్టి హీరోయిన్గా నటించింది. రాధికా పాత్రతో అద్భుతమైన ఇమేజ్ సొంతం చేసుకుంది. ఇక నేహా శెట్టి బయట ఎక్కడ కనిపించినా సరే ఈమెను రాధిక అంటూ పిలవడం మొదలుపెట్టారట ఆడియన్స్. దీన్ని బట్టి చూస్తే రాధికా పాత్రకు నేహా శెట్టి ఏ రేంజ్ లో న్యాయం చేసిందో అర్థం చేసుకోవచ్చు. ఇలా ఒక వైపు సినిమాల్లో అలరిస్తున్న ఈమె మరోవైపు నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు రకాల గ్లామర్ ఫోటోలతో కుర్రాళ్లకు కొనుక్కు లేకుండా చేస్తోంది. తాజాగా టాప్ టు బాటమ్ కోట్ ధరించి తన అందాలతో మతులు పోగొడుతోంది. సోఫా పైన వయ్యారంగా కూర్చొని ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. పైగా ష్ .. అంటూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడంతో అభిమానులు లేడీ బాస్ ఇస్ బ్యాక్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరి కొంతమంది నెటిజెన్స్ ఆ సోఫా నేనైతే బాగుండు అంటూ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. నేహా శెట్టి చివరిగా గత ఏడాది ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్లో కనిపించింది. అలాగే తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్యూడ్ సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా సక్సెస్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు వరుస అవకాశాలు వెలువడుతున్నాయి. నేహా శెట్టి కర్ణాటకలోని మంగళూరులో పుట్టి..బెంగళూరులో పెరిగింది. ఈమె తండ్రి వ్యాపారవేత్త కాగా, తల్లి దంత వైద్యురాలు. నేహా శెట్టికి ఒక సోదరి కూడా ఉంది. సినిమాల్లోకి రావాలనుకున్న ఈమె అందులో భాగంగానే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. అలా తొలిసారి 2014లో మిస్ మంగళూరు పోటీలలో పాల్గొని టైటిల్ విజేతగా నిలిచింది. ఆ తర్వాత 2015లో మిస్ సౌత్ ఇండియా 2015 పోటీలలో పాల్గొని రన్నరప్ గా నిలిచింది.. ఇక ప్రముఖ దర్శకుడు శశాంక్ తీసిన కన్నడ చిత్రం ముంగారు మలే 2 లో కనిపించి మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. అయినా సరే ఇందులో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ.






# కర్లీ కళ్యాణి అందాలు చూశారా?

ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో.. అందంతో.. అందరినీ ఆకర్షించే ఈ ముద్దుగుమ్మ.. తన కర్లీ జుట్టుతో కూడా అభిమానులను మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. ఇకపోతే తన కర్లీ హెయిర్ తో ఎప్పటికప్పుడు ఆకట్టుకునే ఈమె.. తాజాగా వీటిని ప్రధానంగా చేసుకొని ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు పంచుకుంది. అందమైన కర్లీ జుట్టును కలిగివున్న అనుపమ పరమేశ్వరన్ వైట్ డ్రెస్ ధరించి తన అందాలతో ఆకట్టుకుంది. కాటుక కళ్ళతో అభిమానులను మాయ చేస్తున్న ఈమె.. ఈ ఫోటోలను షేర్ చేస్తూ కర్లీ కళ్యాణి అంటూ క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో కర్లీ కళ్యాణి అందానికి ఎవరైనా దాసోహం అవ్వాల్సిందే అంటూ కామెంట్లు చేస్తున్నారు నెటిజన్స్. ప్రస్తుతం అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.అనుపమ విషయానికి వస్తే.. తెలుగు, తమిళ, మలయాళం సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక మంచి ఇమేజ్ అందుకుంది. తొలి చిత్రం 'ప్రేమమ్' ద్వారా మలయాళం ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఇందులో మేరీ జార్జ్ అనే పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఆ తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో నితిన్ - సమంత జంటగా నటించిన 'అ ఆ' అనే సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించి , తన నటనతో డైలాగ్స్ తో అందరి దృష్టిలో పడింది ఈ ముద్దుగుమ్మ. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈమె మాతృభాష మలయాళం అయినప్పటికీ.. తన తొలి తెలుగు సినిమా అ ఆ కోసం సొంతంగా తెలుగులో డబ్బింగ్ చెప్పుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా వచ్చిన ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ చిత్రం 'శతమానం భవతి' సినిమాలో నిత్య పాత్రతో మరింత పేరు సొంతం చేసుకుంది. తెలుగులోనే కాకుండా తమిళ్లో ధనుష్ హీరోగా నటించిన తమిళ సినిమా 'కోడి' లో నటించి తొలిసారి తమిళ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. అలా వరుస చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ అందుకున్న అనుపమ పరమేశ్వరన్ కి 2025 సంవత్సరం భారీగా కలిసి వచ్చింది అని చెప్పాలి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన 'కిష్కింధపురి' సినిమాలో దెయ్యం పాత్రలో అందరిని బెదరగొట్టేసింది. ఆ తర్వాత వచ్చిన ' పరదా' లేడీ ఓరియంటెడ్ మూవీ.. ఒక వర్గం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది అనే చెప్పాలి. ఇక ఆ తర్వాత 'బైసన్' అనే సినిమాలో నటించి, మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇందులో ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించారు. ఇకపోతే ఈ సినిమా సమయంలో వీరిద్దరూ రిలేషన్ లో ఉన్నారు అంటూ వార్తలు రాగా.. అవన్నీ పుకార్లుగానే మిగిలిపోయాయి. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా ఇలా పలు రకాల ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ.

# సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్

కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.





## ఇషాన్, సూర్యకుమార్

# అదరహో..

- 209 పరుగుల లక్ష్యం 15.2ఓవర్లలోనే ఉఫ్..
- రెండో టి20లో న్యూజిలాండ్పై టీమిండియా గెలుపు

టి20లో టీమిండియా అదరగొడుతోంది. శుక్రవారం జరిగిన రెండో టి20లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు కేవలం 15.2ఓవర్లలోనే ఛేదించింది. ఛేదనలో భాగంగా 6 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయినా.. ఆ తర్వాత ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ అర్ధసెంచరీలతో రాణించి మ్యాచ్ను ముగించడం విశేషం. ఇషాన్ కిషన్(76; 32బంతుల్లో 11ఫోర్లు, 4సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్(82నాటౌట్; 37బంతుల్లో 9ఫోర్లు, 4సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్తో చెలరేగారు. వీరిద్దరూ క్రీజ్లో ఉన్నంతసేపు స్కోర్బోర్డు పరుగులు పెట్టింది. అలాగే ఈ జోడీ 3వ వికెట్కు 122పరుగుల భారీ పునాదిని వేసి గెలుపుకు చేరువ చేశారు. ఇషాన్ కిషన్ భారీషాట్కు యత్నించి 76పరుగుల వద్ద ఔటైనా.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, దూబే(36; 18బంతుల్లో ఫోర్, 3సిక్సర్లు) మరో వికెట్ పడకుండా మ్యాచ్ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇషాన్ కిషన్కు దక్కింది. న్యూజిలాండ్ బౌలర్లు హెన్రీ, డఫీ, ఇష్ సోథీకి ఒక్కో వికెట్ దక్కాయి.

టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన న్యూజిలాండ్కు ఓపెనర్లు డెవాన్ కాన్వే(19), టిప్ సీఫర్ట్(24)లు శుభారంభమిచ్చారు. ప్రమాదకరంగా మారిన ఈ ద్వయాన్ని హర్షిత్ రాణా విడదీశాడు. వరుణ్ ఓవర్లో భారీ షాట్ ఆడాలనుకున్న సీఫర్ట్ను ఇషాన్ కిషన్ క్యాచ్ అందుకోవడంతో ఔటయ్యాడు. ఆ తర్వాత రచిన్ రవీంద్ర(44), గ్లెన్ ఫిలిప్స్(19)తో కలిసి 25 బంతుల్లోనే 50 పరుగులు జోడించారు. డేంజరస్ ఫిలిప్స్ను కుల్దీప్ వెనక్కి పంపగా.. వన్డేల్లో దంచికొట్టిన డారిల్ మిచెల్(18)ను శివం దూబే డగౌట్ చేర్చడంతో స్కోర్ వేగం తగ్గింది. అర్ధ శతకానికి చేరువైన రవీంద్రను కుల్దీప్ అద్భుత బంతికి బలయ్యాడు. చివర్లో కెప్టెన్ శాంట్నర్ (47నాటౌట్) ధనాధన్ ఆటతో దడపుట్టించాడు. దీంతో భారత్పై టి20ల్లో న్యూజిలాండ్ రికార్డు స్కోర్ చేసింది. భారత బౌలర్లలో కుల్దీప్కు రెండు, హార్దిక్, హర్షిత్, వరుణ్ చక్రవర్తి, దూబేకు ఒక్కో వికెట్ దక్కాయి.

**స్కోర్బోర్డు**

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి)హార్దిక్ (బి)హర్షిత్ 19, షెఫర్ట్ (సి)ఇషాన్ (బి)వరణ్ చక్రవర్తి 24, రచిన్ రవీంద్ర (సి)ఆర్షిప్ (బి)కుల్దీప్ 44, ఫిలిప్స్ (సి)హార్దిక్ (బి)కుల్దీప్ 19, మిఛెల్ (సి)హార్దిక్ (బి)దూబే 18, ఛాప్మన్ (సి)అభిషేక్ (బి)హార్దిక్ 10, సాంట్నర్ (నాటౌట్) 47, ఫోల్కెస్ (నాటౌట్) 15, అదనం 12. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 208పరుగులు. వికెట్ల పతనం: 1/43, 2/43, 3/98, 4/125, 5/129, 6/161 బౌలింగ్: ఆర్షిప్ 4-0-53-0, హార్దిక్ 3-0-25-1, హర్షిత్ రాణా 3-1-35-1, వరణ్ చక్రవర్తి 4-0-35-1, కుల్దీప్ 4-0-35-2, అభిషేక్ 1-0-12-0.

**ఇండియా ఇన్నింగ్స్:** సంజు శాంసన్ (సి)రచిన్ రవీంద్ర (బి)హెన్రీ 6, అభిషేక్ శర్మ (సి)కాన్వే (బి)డఫీ 0, ఇషాన్ కిషన్ (సి)హెన్రీ (బి)ఇష్ సోథీ 76, సూర్యకుమార్ యాదవ్ (నాటౌట్) 82, దూబే (నాటౌట్) 36, అదనం 9. వికెట్ల పతనం: 1/6, 2/6, 3/128 బౌలింగ్: హెన్రీ 3-0-41-1, డఫీ 4-0-38-1, ఫోల్కస్ 3-0-67-0, సాంట్నర్ 2-0-27-0, ఇష్ సోథీ 3-0-34-1, మిచెల్ 0.2-0-2-0.

# ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

## కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి

## జాగ్రత్తగా వాహనాలు నడపాలి

## సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ

హైదరాబాద్,జనవరి23 (అక్షర గళం): మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.

బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో టాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కూకట్ పల్లి లో ఎన్ఎస్ఆర్ గార్డె÷న్స్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిభందానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు. వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు, యువత మహిళల ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సూరారంలోని నార్త్ సిటీ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసర చన, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గా÷-డ్గ÷న్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్‌బీ కాలనీలలో బ్లాక్ స్పాట్‌లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, 'పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్‌టీఓ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్యాహించారు.

# అన్నీ కల్పిత కథా చిత్రాలే

## సిట్ విచారణ అనంతరం కెటిఆర్

హైదరాబాద్, (అక్షర గళం): గత రెండేళ్లుగా తమ అసమర్థ పాలన, పరిపాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ఒకటి తర్వాత ఒకటి కల్పిత కథాచిత్రాలు నడుపుతూ ఉన్నారు. ఆ కథాచిత్రాల్లో భాగంగా, ఈరోజు నాకు కూడా నోటీసులు ఇచ్చి టెలిఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తామని పోలీసులు పిలిచారు.. అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సిట్ విచారణ అనంతరం కెటిఅర్ మీడియాతో మాట్లాడారు.



ఈరోజు సంఘీభావం తెలిపేందుకు మా పార్టీ శాసనసభ్యులు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, మా కార్పొరేటర్లు, కార్యకర్తలకు పేరు పేరునా హృదయపూర్వక నమస్కారాలు. విచారణకు పూర్తిగా సహకరించి దాదాపు ఏడు, ఏడున్నర గంటలు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను. విచారణలో నేను కొన్ని ప్రశ్నలు అడిగాను: గత రెండు సంవత్సరాలుగా మీరు ఈ విచారణ కొనసాగిస్తున్నారని. ఈ రెండు సంవత్సరాలలో లీకుల ద్వారా మా పార్టీ నాయకుల వ్యక్తిత్వ హననం జరగడానికి బాధ్యులు ఎవరని అడిగినా, వారు "మాకు సంబంధం లేదు, మీడియా ఏం రాస్తే మాకు ఏమాత్రం సంబంధం లేదు" అని చెప్పడం మాత్రమే చేశారు. ప్రతిసారి విచారణ పేరిట లేకపోయినా లీకులు, తెల్లారి హెడ్‌లైన్‌లు రావడం, ప్రజలు భ్రమలో పడే పరిస్థితులు ఏర్పడడం జరిగినాయి. ఇది మంచిది కాదు. కొంతమంది మీడియా వర్గాలు, యూట్యూబ్ ఛానల్స్‌లో ఇష్టమొచ్చినట్టు వార్తలు రాశారు, హీరోయిన్లను బెదిరించడం, అసత్య వ్యాఖ్యలు చెయ్యడం జరిగింది. ఆ విషయాలపై అడిగితే "కరెక్ట్ కాదు, మేము ఇప్పటికే మీడియాకు చెప్పాం" అని చెప్పడమే.

వారు లీకుల కోసం నడిపిన కథనాలకు బాధ్యులు ఎవరో, మా కుటుంబాలకు, వ్యక్తిత్వానికి కలిగిన క్షోభకు ఎవరు బాధ్యులు అని అడిగినా స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ముందుగా మీడియాకు నా అప్పీల్? దయచేసి ఈ ప్రభుత్వం ఇచ్చే లీకులను ఇష్టానుసారంగా ప్రచురించవద్దు. వాస్తవం మరియు అవాస్తవం ఒకసారి చెక్ చేయండి. మేము ఒక పార్టీగా, బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా ఏ విచారణకు పిలిచినా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని సిట్లలో విచారణ జరిగినా చట్టాన్ని గౌరవిస్తూ ముందుకు వెళ్తాం. కానీ ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలు, ప్రభుత్వ పరిపాలనా లోపాలపై నిరంతరం ఎత్తిచూపే ప్రయత్నం చేస్తాము. ఇవాళ సింగరేణి టెండర్లలో దొంగలు దొరికిన సందర్భాలు, మంత్రి మరియు ముఖ్యమంత్రి ఓఎస్డీ మధ్య 300 కోట్ల పంచాయితీ, పారిశ్రామిక భూముల అక్రమ కబ్జాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలలో అనుచిత టెండర్లు ? ఇలాంటి అంశాలపై సిట్ ఎందుకు లేదు? ఇవన్నీ ఒకే విధంగా న్యాయం ధర్మం అందరికీ ఉండాలి. మాకు భయపడే పరిస్థితి లేదు; కొరతలు, ప్రశ్నలు ఏవైనా ఉన్నా సరే, మేము ముందుకు వెళ్తాము. గత రెండేళ్లలో ఈ ప్రభుత్వం అసమర్థత, అవినీతిని నిరంతరం చూపిస్తూ, ప్రజలకు కల్పిత కథలు అందించింది. కానీ నిజానికి ఈ వార్తల్లో, విచారణలో నిజం ఏమిటో స్పష్టంగా లేదు.. అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా రాష్ట్రం

- రేవంత్ రెడ్డి దొంగ పనులు చేసుకుంటు దొరికిపోతున్నాడు.
- నా పైన రెండేళ్ల నుంచి వ్యక్తిత్వ హనానికి పాల్పడ్డారు
- కొందరు పోలీస్ అధికారులను, అధికారంలోకి రాగానే వదిలి పెట్టేది లేదు
- నేను డ్రగ్స్ తీసుకుంటాను అని, నాకు హీరోయిన్లతో సంబంధం ఉందని వార్తలు రాయించారు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,(అక్షర గళం): ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతుంది. కేసీఆర్ సైనికులుగా ఉద్యమం నుంచే ఉద్భవించింది. ఆనాడు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలతో రాష్ట్రం కోసం సుదీర్ఘంగా కొట్లాట చేశాము. రాష్ట్రం వచ్చింది , కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు, నేను మంత్రి అయ్యాను. 10 యేండ్లలో రాష్ట్రం కోసం ఎంతో పనిచేశాము.

మేము ఎన్నడు టైం పాస్ రాజకీయాలు చెయ్యలేదు. మా నాయకుడు కేసీఆర్ గొప్పతనం ఏంటి... అంటే ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన నాయకుడు కేసీఆర్. ఇవాళ బాధ అనిపిస్తుంది. విచారణలకు మేము భయపడం. పిచ్చోడి చేతిలో రాయిలా ఈరోజు రాష్ట్రం ఉంది. ఒక్కోరోజు ఒక్కో డ్రామా పేరుతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.

ఇచ్చిన హామీలు పక్కకు వెళ్ళిపోయాయి.పుట్టిన మట్టి సాక్షిగా నేను ఎటువంటి అక్రమ పనులు నేను చేయలేదు. నా పైన రెండేళ్ల నుంచి వ్యక్తిత్వ హనానికి పాల్పడ్డారు. నేను డ్రగ్స్ తీసుకుంటాను అని, నాకు హీరోయిన్లతో సంబంధం ఉందని వార్తలు రాయించారు. నా కుటుంబాన్ని బాధ పెట్టారు. రెండేళ్ల నుంచి నా పరువుకు బాధ్యుడు ఎవడో సమాధానం చెప్పాలి.

ఇదే విషయాన్ని సిట్ విచారణలో నేను అడుగుతాను. మా ఎమ్మెల్యేలను కొనేందుకు రేవంత్ రెడ్డి అనే దొంగ 50 లక్షల రూపాయలతో దొరికాడు. ఆ విషయం మాకేం తెలుస్తుంది? రేవంత్ రెడ్డికి అన్ని



దొంగ బుద్ధులే ఉంటాయి. ఆయన ముఖ్యమంత్రి కాగానే మా పైన ఇలాంటి దాష్టీకానికి పాలపడుతున్నాడు.

సింగరేణిలో అతి పెద్ద కుంభకోణం జరిగింది అని హరీష్ రావు బయట పెట్టాడు. ఉదయం ఈ కుంభకోణం పై మాట్లాడగానే , సాయంత్రం లోపు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇచ్చారు. హరీష్ రావు సిట్ విచారణకు హాజరై... సిట్ అధికారులనే హరీష్ రావు ప్రశ్నలు అడిగారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు టివి సిరియల్లా నడిపిస్తున్నారు.

ఒక సినిమాలో బ్రహ్మానందం దొంగగా... ప్రతిసారీ దొరుకుతాడు. అలానే రెండేళ్ల నుంచి రేవంత్ రెడ్డి దొంగ పనులు చేసుకుంటు దొరికిపోతున్నాడు. దండుపాళ్యం ముఠా అక్రమాలు బయట పెడుతున్నందుకే మాపైన ఇలాంటి కేసులు.విచారణలు. నా వ్యక్తిత్వం హనానికి పాల్పడుతున్న కొందరు పోలీస్ అధికారులను, అధికారంలోకి రాగానే వదిలి పెట్టేది లేదు. అర్జునుడి కన్ను పక్షి మీద ఉన్నట్లు, మేము మాత్రం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పై పోరాడుతూనే ఉంటాం.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154